# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 173 | శనివారం 21-06-2025 | పేజీలు : 12 | వెల-3







# యోగాంధ్రతో ప్రపంచం ఏపీ వైపు చూస్తోంది..







## కూటమి నేతలను అభినందించిన మోదీ

2లో

**విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం**

**విశాఖ చేరుకున్న ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికిన చంద్రబాబు, పవన్, లోకేశ్**

**ఏపీ నేతల సమష్టి కృషి ప్రశంసనీయమన్న ప్రధాని మోదీ**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విశాఖ ఎంపీ భరత్‌లతో ప్రధాని ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, దీని ద్వారా ప్రపంచం ఏపీ వైపు చూసేలా చేశారని ప్రధాని మోదీ అభినందించారు. ఏపీ నేతల సమష్టి కృషి, పనితీరు అద్భుతంగా ఉన్నాయని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రం సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. అంతకుముందు, యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ శుక్రవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో విశాఖపట్నం



## విశాఖలో గవర్నర్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

**ప్రపంచ యోగా దినోత్సవం కోసం విశాఖకు గవర్నర్ అబ్దుల్ నజీర్**

**గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి నారా లోకేశ్**

**పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి 'యువగళం' పుస్తకం అందజేత**

**రేపు విశాఖలో 5 లక్షల మందితో 'యోగాంధ్ర' కార్యక్రమం**

**ప్రపంచ రికార్డు లక్ష్యంగా ఏపీ ప్రభుత్వ భారీ ఏర్పాట్లు**

**'యోగాంధ్ర'కు హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోదీ**

2లో

రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి, మంగళగిరి శాలువాతో సత్కరించారు.



## పంచాయితీలు 101

**8 మంది విచారణాధికారులు**

**101 గ్రామాల్లో పరిశీలన**

**30లోపు నివేదికకు ఆదేశాలు**

**పంచాయతీల ఆదాయమే టార్గెట్**

**తేలనున్న అవినీతి లెక్కలు**

**మేజర్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి**

2లో

గ్రామాల పరిధిలో భవన నిర్మాణాలు పెరుగుతున్నా పంచాయతీల ఆదా యం మాత్రం ఆశించిన స్థాయిలో రావడం లేదు. కొంతమంది అధికారుల పనితీరు వల్ల పంచాయతీలకు రావాల్సిన ఆదాయం కుంటుపడుతోంది. దీనిపై కలెక్టర్ స్పందించారు. ఆ యా పంచాయతీల లెక్కలు తేల్చాలని నిర? యించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పనితీరు, గ్రామాల్లో ఇంటింటా చెత్త సేకరణ, ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా వస్తున్న ఫిర్యాదులు తదితర అంశాలపై జిల్లా వ్యాప్తం గా 101 పంచాయతీలకు సంబంధించి 8 మం ది అధికారులను నియమించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఈ నెల 30వ తేదీలోగా నివేదిక ఇవ్వాలంటూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఫ రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 9 గ్రామాలతో పాటు వేమగిరి గ్రామానికి జిల్లా పంచాయతీ అధికారి వి.శాంతామణి. గోకవరం మండల పరిధి గోకవరం, గుమ్మళ్లదొడ్డి,కామరాజుపేట,కొత్తపల్లి,కోరుకొండ మండలం కోరుకొండ,మధురపూడి,



## నేను మోనార్క్‌ను..!

**నన్ను ఎవరు ఏమీ చేయలేరు**

**మహానంది ఆలయంలో చక్రం తిప్పుతున్న చిన్నసారు...**

**ఎప్పుడు డ్యూటీలో ఉంటారో తెలియని వైనం**

**కిందిస్థాయి సిబ్బందిపై సైతం పెత్తనం**

**ఇతర ఉద్యోగులపై పైస్థాయి అధికారులకు ఫిర్యాదులు**

2లో

మహానంది ఆలయంలో పనిచేసే ఓ చిన్నసారూ వ్యవహారం మోనార్క్‌ను తలపిస్తోంది. ఎప్పుడు విధులకు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. చిన్నసారు విధులకు వచ్చినా రాకున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆయన విధులకు వచ్చిన సమయమే డ్యూటీ అనుకోవాలి అనే వ్యవహార శైలిలో నడుచుకోవడంతో శుక్రవారం మహానంది క్షేత్రంలో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఉదయం విధులకు హాజరైతే మధ్యాహ్నం తర్వాత డ్యూటీలో ఉంటారో లేదో తెలియదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదయం కాసేపు విధులకు హాజరై హడావిడి చేసి అనంతరం విందు వినోదాలతో కాల క్షేపం చేస్తారు. మధ్యాహ్నం తర్వాత విధులకు డుమ్మా కొడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ సారూ వ్యవహారంపై ఎవరైన ఉద్యోగులు ప్రశ్నిస్తే నేనేప్పుడు డ్యూటీలోనే ఉన్నాను.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

**జిల్లాలో 73129 మంది రైతుల ఖాతాల్లో రూ.75 కోట్ల 13 లక్షల రైతు భరోసా నిధులు జమ**

**ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం**

**జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్**

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్ 20:** రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు క ృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివ ృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది.

జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 20 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు 73129 మంది రైతుల ఖాతాల్లో రూ.75 కోట్ల 13లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 20 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 9 మండలాల నుంచి 86273 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 103 కోట్ల 70 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, కాగా ఇప్పటి వరకు 73129 మంది రైతులకు 75 కోట్ల 13 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి. ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్ల సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ఏటూర్ నాగారం మండలంలో 6247 మంది రైతులకు 6 కోట్ల 19 లక్షల రూ.లు, గోవిందరావుపేట మండలంలో 6021 మంది రైతులకు 6 కోట్ల 54 లక్షల రూ.లు, కన్నాయిగూడెం మండలంలో 4399 మంది రైతులకు 4 కోట్ల 12 లక్షలు, మంగపేట్ మండలంలో 8949 మంది రైతులకు 11 కోట్ల 35 లక్షల రూ.లు, తాడ్వాయి మండలంలో 6306 మంది రైతులకు 7 కోట్ల 41 లక్షల రూ.లు, వెంకటాపురం మండలంలో 7150 మంది రైతులకు 6 కోట్ల 92 లక్షల రూ.లు, వాజీడ్ మండలంలో 7665 మంది రైతులకు 6 కోట్ల 92 లక్షల రూ.లు, ములుగు మండలంలో 16257 మంది రైతులకు 15 కోట్ల 53 లక్షల రూ.లు, వెంకటాపూర్ మండలంలో 10135 మంది రైతులకు 10కోట్ల 11 లక్షల రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని తెలిపారు. ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## నేడు గిరిజన భవనంలో దశాబ్ది అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు.

**ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) జూన్ 20:** నేడు గిరిజన భవనంలో దశాబ్ది అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మరియు ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా కేంద్రంలో జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఉదయం ఏడు గంటలకు జరగనున్నాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలు గిరిజన భవనం ములుగులో జరుగుచున్నాయి. ఈ యొక్క అంతర్జాతీయ యోగా దినోత్సవం లో అధికారులు, ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు భాగస్వాములు కావాలని , ప్రతిరోజు యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు సామూహికంగా యోగ ప్రాణాయామ మరియు మెడిటేషన్ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమం ఆర్గనైజర్లు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ (ఆయుష్) డాక్టర్ ఎన్ లీ చంద్ర, జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ సంధ్య, యోగ ఇన్స్ట్రక్టర్స్ శివక ృష? ,హరిత, మానస పాల్గొననున్నారు.



## హెల్మెట్ ధరించి ప్రమాదాలు నివారిద్దాం

**తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి**

**హెల్మెట్ ధరించిన వాహనదారులకు సన్మానం**



నవతెలంగాణ తాడ్వాయి **ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు) జూన్ 20:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రమాదాలను అరికడదాం అంటూ స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో 163 జాతీయ రహదారిపై హెల్మెట్ ధరించి ప్రయాణించే ద్విచక్ర వాహనదారులను ఆపి 20 మందికి వారికి శాలువాలు కప్పి, పూల బొకేలు అందించి ఘనంగా సన్మానించారు. హెల్మెట్ ధరించడం వలన ఉపయోగాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మ ృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్ర గాయాలయిపాలై గోల్డెన్ అవర్స్ లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హెల్మెంట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేదంటే రోడ్డు భద్రత నిబంధనల ప్రకారం అపరాధ రుసుము తో పాటు, లైసెన్సులు క్యాన్సల్ చేసి, వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ పూజారి రమేష్, సాంబయ్య, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు, 79 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం ఎస్ఐ

**పాములపాడు జూన్ 20 (పల్లె వెలుగు:-** పాములపాడు మండలంలోని, కొత్త భానకచర్ల గ్రామము, బిసి కాలనీలో గుంద్రాళ్ళ.శివుడు, తండ్రి గుంద్రాళ్ళ.లింగన్న, అను అతను ఇంటి ముందర ఒక తెల్లటి ప్లాస్టిక్ సంచి పెట్టుకొని, ఇంటి ముందర నిలబడి మద్యం బాటిల్లు అమ్ముకుంటూ వుండగా ఎస్ఐ-కే. సురేష్ బాబు, పోలీస్ సిబ్బంది సహాయముతో అదుపులోనికి తీసుకొని పంచాయతీదారుల సమక్షంలో అతని వద్ద వున్న తెల్లటి ప్లాస్టిక్ సంచిని తెరిచి చూడగా అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓల్డ్ అడ్మిరల్ ఫైన్ వీఎస్ఓపి బ్రాంది వి క్వార్టర్ బాటీల్స్ (180ఎంఎల్ ) మొత్తము 79 బాటిల్లు వున్నవి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి లేకుండా అధిక మొత్తములో మద్యం బాటీల్లు కలిగి వుండుట మరియు అనుమతి లేకుండా గ్రామములో అమ్ముట చట్టరీత్యా నేరమని తెలిపి గుంద్రాళ్ళ.శివుడును అరెస్టు చేసి 79 క్వార్టర్ బాటీల్స్ లను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి, ఈ దినము అనగా 20.06.2025 వ తేదీన రిమాండుకు పంపడమైనది తెలిపారు. ఈ సంధర్భంగా పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు పాత్రికేయుల సమావేశములో మాట్లాడుతూ పాములపాడు మండలములో ఎవరుగని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి లేకుండా అధిక మొత్తములో మద్యం బాటీల్లు కలిగి వుండుట మరియు అనుమతి లేకుండా గ్రామములో అమ్ముట చట్టరీత్యా నేరమని అన్నారు. ఆ విధంగా ఎవరైనా అక్రమంగా మద్యం బాటీల్లు అమ్మిన ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అరెస్టు చేసి, జైలుకు పంపుతామని హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, రైటర్ అల్లాబకాష్, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## కొడిశల పి హెచ్ సి లో సిబ్బంది విధులకు, అందరు డుమ్మా

**స్టాఫ్ నర్స్ ఒక్కరే హాజరు..**

**డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆగ్రహం**



**ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు ) జూన్ 20 :** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని లింగాల గ్రామపంచాయతీ అటవీ గ్రామాల ఆదివాసుల వైద్య సేవల నిమిత్తం ఏర్పాటు చేసిన కొడిశల "ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో" శుక్రవారం వైద్యులు, హెచ్ ఇ ఓ, ఫార్మసిస్ట్, హెల్త్ సూపర్వైజర్, హెచ్ వి, వీరెవరు విధులకు హాజరు కాకుండా దుమ్మా కొట్టారు. ఒక్క స్టాఫ్ నర్స్ మాత్రమే విధులకు హాజరయ్యారు. ఇలా ఉండగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్ ఆకస్మికంగా శుక్రవారం కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఆ సమయంలో ఆస్పత్రిలో ఉండాల్సిన వైద్యులు, వైద్య సిబ్బంది విధుల్లో లేకపోగా డాక్టర్ క్రాంతి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులకు సిబ్బందికి ఫోన్ చేసి గైరాజా కావడంపై ప్రశ్నించారు. ఇలాంటి సంఘటన పున ృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా లింగాల గ్రామపంచాయతీ పరిధిలో గల ఆదివాసి గూడెం లలో వైద్యం అందే విధంగా కొడిశలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారని, కానీ అందులో ఎప్పటికీ ఎవరు ఉండరని ఆదివాసీలు ఆవేదన చెందారు. ఇప్పటికైనా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఇట్టి విషయాన్ని పరిశీలించి, మా(కొడశల) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులకు డిప్యూటేషన్ వేయకుండా అందరు హాజరయ్యే విధంగా చూడాలని ఆదివాసి ప్రజలు కోరుకుంటున్నారు.

## టీడీపీ పార్టీ సంస్థాగత కమిటీల నియామకం

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరుపల్లె వెలుగు జూన్ 20** ఎమ్మిగనూరు మండలంలోని దేవిబెట్ట, కోటెకల్లు, బనవాసి ఫారం, పరమందొడ్డి, వెంకటగిరి, ఎస్ నాగలాపురం, మసీదుపురం, దైవందిన్నే, టి ఎస్ కులూరు, మాసుమందొడ్డి గ్రామాల కమిటీలు ఏర్పాటు చేసి అధ్యక్షులను, సభ్యులను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు జిల్లెల శ్రీరాములు , నంద్యాల సీడ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఎ.వి. సుబ్బారెడ్డి , నందికొట్కూరు ఏఎంసీ ఛైర్మన్ వి. ప్రసాద్ రెడ్డి , కర్నూలు క్లస్టర్ ఇంఛార్జ్ పుల్లయ్య జరుగుల మరియు ఆదోని క్లస్టర్ ఇంఛార్జ్ ఎం. లక్ష్మీనారాయణ , గూడూరు క్లస్టర్ ఇంఛార్జ్ లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి , కర్నూల్ టౌన్ పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు యాదవ్ పాల్గొన్నారు




## యోగాంధ్రతో ప్రపంచం ఏపీ వైపు చూస్తోంది...



విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి ప్రధాని నేరుగా ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడి నుంచి నౌకాదళ అతిథిగ ృహానికి వెళ్లారు. ఈ రాత్రి ఆయన అక్కడే బస చేస్తారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం విశాఖపట్నం ఆర్కే బీచ్ రోడ్డులో నిర్వహించే భారీ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని యోగాసనాలు వేయనున్నారు. కార్యక్రమాలు ముగిసిన అనంతరం, ఉదయం 11:50 గంటలకు ఆయన ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## నేను మోనార్క్‌ను..!

'ఎవరు నన్ను ప్రశ్నించేది, ఇక్కడ నేనే మోనార్క్, ముందు నువ్వు డ్యూటీ సక్రమంగా చేసుకో' అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. సాయంత్రం తర్వాత ఆన్‌లైన్‌లోకి ఏకాంతంగా వచ్చి కిందిస్థాయిలో పనిచేసే సిబ్బందితో మీకు అప్పగించిన విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదు. పని అంటే ఇదేనా అంటూ పెత్తనం చలాయిస్తున్నట్లు తెలిసింది. దీనికి తోడు తన తప్పును కప్పి పుచ్చుకునేందుకు పైస్థాయి అధికారులకు కిందిస్థాయి సిబ్బందిపై ఫిర్యాదులు చేస్తున్నట్లు సమాచారం. ఇంతకీ ఆసారూకు ఉన్నతస్థాయి అధికారి అండ ఉండటంతోనే ఇలా వ్యవహరిస్తున్నాడా లేక నన్ను ఎవరూ ఏమి చెయ్యలేరు అనే వ్యవహార ధోరణితో నడుస్తున్నాడో ఆ పరమశివునికే తెలియాల్సి ఉంది.

**ఒక ఉద్యోగిపై ఆరోపణలు రాగా..** మహానంది ఆలయంలో విధులు నిర్వహించే ఒక ఉద్యోగిపై సోషల్ మీడియాలో ఆరోపణలు రావడంతో విచారిస్తున్నాం. ఇంతకీ ఆ ఉద్యోగి ఎవరు? ఎంతటిస్థాయిలో వ్యవహారం నడుపుతున్నడు అనే అంశంపై క్రింది స్థాయి సిబ్బందిని విచారించి, చర్యలు తీసుకుంటాం.

## పంచాయితీలు 101

సీతా నగరం మండలం చినకొండేపూడి, ముగ్గళ్ళ, మునికూడలి,రఘుదేవపురం, వం గలపూడి, కడియం మండల పరిధి కడియం, కడియ పులంక,మాధవరాయుడుపాలెం గ్రా మాలకు డీఎల్‌పీవో అమ్మాజీని నియమించారు. కొవ్వూరు డివిజన్ గోపాలపురం మండల పరిధి గోపాలపురం, గుడ్డిగూడెం, కరిచర్ల గూడెం, వాదాలకుంట, వేళ్లచింతలగూడెం, నల్లజర్ల మండల పరిధి అనంతపల్లి, ఆవ పాడు, దూబచర్ల,నల్లజర్ల, పోతవరం, ప్రకా శరావుపాలెం,తెలికిచర్ల, తాళ్లపూడి మండల పరిధి అన్నదేవరపేట,పెద్దేవం, తాళ్లపూడి, వేగేశ్వరపురం గ్రామాలకు రాజమండ్రి డీ ఎల్‌పీవో నాగలతను నియమించారు. చాగల్లు మండల పరిధి మల్లవరం, నేల టూరు,ఊనగట్ల,నిడదవోలు మండల పరిధి కలవచర్ల, సమిశ్రగూడెం, తాడిమళ్ళ, దేవర పల్లి మండల పరిధి బంధపురం, చిన్నాయి గూడెం, దేవరపల్లి, దుద్దుకూరు, కొవ్వూరు మండల పరిధి దొమ్మేరు, కుమారదేవం గ్రా మాలకు డీడీవో రాజమహేంద్రవరం వీణా దేవిని నియమించారు. రాజానగరం మండల పరిధి చక్రద్వార బంధం,దివాన్‌చెరువు, జి.యర్రంపాలెం, కలవచర్ల, కానవరం, కొండగుంటూరు, కొత్త తుం గపాడు, పాలచర్ల, పాత తుంగపాడు, రాజానగరం, తోకాడ, వెలుగుబంద గ్రామా లకు కొవ్వూరు డీడీవోను నియమించారు. చాగల్లు మండల పరిధి చాగల్లు, బ్రాహ్మణ గూడెం, చిక్కాల, కలవలపల్లి, దేవరపల్లి మండల పరిధి యాదవోలు, యర్నగూడెం, రాజ మహేంద్రవరం డివిజన్ పరిధి రం గంపేట, వడిశలేరు, బిక్కవోలు మండలం పందలపాక, పూలపల్లి గ్రామాలకు పంచాయతీరాజ్ ఎస్ ఈని నియమించారు. రాజమహేంద్రవరం డివిజన్ అనపర్తి మండల పరిధి అనపర్తి, కొప్పవరం, కు తుకులూరు, మహేంద్రవాడ, పొలమూరు, రామవరం, బిక్కవోలు మండల పరిధి బలబద్రపురం, బిక్కవోలు, కామరాజు పాలెం, కొంకుదురు, మల్లూరు గ్రామాలకు ఎస్ఈ ఆర్‌డబ్ల్యూఎస్. కొవ్వూరు మండల పరిధి ఐ.పంగిడి, సీతం పేట, వాడపల్లి, ఉండ్రాజవరం మండలం చివటం, కె.సావరం, కాల్దరి, మోర్త, పాల ంగి, సత్యవాడ, వేలివెన్ను, ఉం డ్రాజ వరం,కానూరు, గౌరీపట్నం, లక్ష్మీపురం గ్రా మాలకు రాజమహేంద్రవరం ఏవో , డీ ఎల్‌పీవో కె.వెంకటేశ్వరరావులను విచారణా ధికారులుగా నియమించారు. సంబందిత అధికారులు గ్రామాల్లో పర్యటించి పన్నుల వసూళ్ళు, పన్నుల మదింపు, గ్రామాల్లో పారిశు?ధ్య నిర్వహణ, సాలిడ్ వెల్త్ మేనేజ్‌మెంట్ యూనిట్ల పనితీరు, భవన నిర్మాణాలు ప్లాన్ ప్రకారం నిర్మించారా, డీవియేషన్ ఉన్నాయా, పన్నుల మదిం పులో వ్యత్యాసాల వల్ల పంచాయతీకి ఏ మేరకు నష్టం వాటిల్లింది తదితర అం?శా లతో కూడిన నివేదిక ఈ నెల 30 లోగా సమర్పించాలని ఆదేశాలు అందజేశారు.

## విశాఖలో గవర్నర్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

అనంతరం, తన యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన పుస్తకాన్ని మంత్రి లోకేశ్ గవర్నర్ నజీర్‌కు అందజేశారు. శనివారం (జూన్ 21) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో 'యోగాంధ్ర' పేరిట భారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రపంచ రికార్డు లక్ష్యంగా సుమారు 5 లక్షల మందితో ఈ యోగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు పూర్తి చేసింది. ఈ ప్రతిష్'త్మక కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా పాల్గొంటున్న నేపథ్యంలో, 'యోగాంధ్ర'పై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తి నెలకొంది. ప్రధాని వస్తుండడంతో ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత చేకూరింది. ఈ బ ృహత్తర కార్యక్రమ ఏర్పాట్లను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. విశాఖ నగరం ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.

## విద్యార్థులు లక్ష్యంతో ఉన్నత చదువులు చదవాలి..

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) జూన్ 20:**

ములుగు జిల్లా-తాడ్వాయి ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు ఒక ఉన్నతమైన లక్ష్యంతో చదివి ఈ ప్రాంతాభివ ృద్ధికి క ృషి చేయాలని ఏ స్క్వేర్ ప్రతినిధి శ్రీలక్ష్మి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఇందిరానగర్ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని విద్యార్థులు అనేక ధైర్య సాహసాలతో ఉంటారని పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులలో అనేక నైపుణ్యాలు దాగి ఉంటాయని అన్నారు. ఆ నైపుణ్యాలను వెలికి తీసేందుకు తమ వంతు కెరీర్ గైడెన్స్ అందిస్తామని తెలిపారు. ఇందులో భాగంగానే మీ పాఠశాలను సందర్శించి మీకు కావాల్సిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నైపుణ్యాలను వెలికి తీసేందుకు తమ వంతు క ృషి చేస్తామని వివరించారు. ఇప్పటినుంచే లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతి సౌకర్యాలు అందించుటకు తమ వంతు క ృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ స్క్వేర్ గ్రూప్ ప్రతినిధులు చైతన్య, హర్ష ,విశాల్ రాజ్, అఖిల్ , చైతన్య తోపాటు మేడారం జాతర చైర్మన్ అరెం లచ్చుపటేల్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, నాయకులు ఆలేటి జయపాల్ రెడ్డి, తో పాటు ఉపాధ్యాయులు శంకర్ ,రజిత, లక్ష్మయ్య, స్వామి, వనిత, స్రవంత్, తో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొట్టే మల్లికాంబ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని కేశవరెడ్డి విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో డీఈవో శంషుద్దీన్ గారికి వినతి పత్రం అందజేత

కడప ఇంచార్జ్ పల్లె వెలుగు జూన్ 20 కడప పట్టణంలోని చేమియా పేట వద్ద ఉన్న మినీ కార్పొరేట్ కేశవరెడ్డి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఒకే క్యాంపస్ నందు ఎటువంటి పరిమితులు,పర్మిషన్లు లేకుండా అమ్మాయిల అబ్బాయిల హాస్టల్లో నడపడం జరుగుతుందని తక్షణమే ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రగతిశీల విద్యార్థి యువజన సమాఖ్య ( పి ఎస్ వై ఎఫ్ )రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి, ( టి ఆర్ ఎస్ ఎఫ్)తెలుగు రాష్ట్ర విద్యార్థి సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాజు, ( ఎన్ డి ఎస్ ఎఫ్ ) నేషనల్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ లు మాట్లాడుతూ కడప జిల్లాలోని జిల్లా సెంటర్ నందు రాయచోటి రోడ్లో చెమియా పేట వద్ద ఎటువంటి ప్రభుత్వా నిబంధనలు పాటించకుండా డబ్బే ధ్యేయంగా అధిక ఫీజులను వసూలు చేస్తూ అధిక ఫీజులకు పుస్తకాల అమ్ముతూ ప్రభుత్వ జీవోలను పాటించకుండా ఒకే క్యాంపస్ నందు విద్యార్థినీ,విద్యార్థుల హాస్టల్ను ఏర్పాటు చేసి రెసిడెన్షియల్ క్యాంపస్ గా నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డొనేషన్ల రూపంలో ఫీజులు రాబడుతూ గతంలో ముందస్తు అడ్మిషన్ల పేరుతో లక్ష నుండి రెండు లక్షల రూపాయలు ఫీజులను కట్టించుకుని ఆ తర్వాత కేశవరెడ్డి విద్యాసంస్థల అధినేత కేశవరెడ్డి గారు ప్లేట్ ఫిరాయించిన సంఘటనలు ఆయన జైలుకుపోయిన సంఘటనలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి తీసుకున్న డొనేషన్ల డబ్బును తిరిగి ఇవ్వకుండా ఆయన జల్సాలకు ఉపయోగించుకొని బోర్డు తిప్పిన



సంఘటనలు ఇలా ఎన్నో ఉన్నాయని ఈ విధంగా నాసిరక విద్యాసంస్థలను ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను అనేక విధాలుగా మోసం చేస్తు వారి నుండి లక్షల రూపాయలు ఫీజుల రూపం లో దండుకుంటున్న కేశవరెడ్డి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఒకే క్యాంపస్ నందు అమ్మాయిల అబ్బాయిల హాస్టల్ ఏర్పాటు చేయడం వల్ల అది కూడా ఎదురెదురు గదులలో ఉంచడం వలన కౌమార దశలోని విద్యార్థుల ప్రవర్తనా లో ఏదైనా జరగరాని సంఘటన జరిగితే తల్లిదండ్రులకు విద్యార్థుల తరఫున ఎవరు బాధ్యత వహిస్తారని కనీస సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కేశవరెడ్డి విద్యా సంస్థల యాజమాన్యం పూర్తిగా విఫలం చెందారని తక్షణమే కేశవరెడ్డి పాఠశాలలను సీజ్ చేయాలని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఫీజుల దోపిడీని అరికట్టాలని విద్యార్థుల మానసిక ఎదుగుదలకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆ పాఠశాలపై తగిన విచారణ చేసి విచారణ రిపోర్టు ఆధారంగా జిల్లా డీఈవో గారికి ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కంప్లైంట్ రూపంలో వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఎస్ వై ఎఫ్,టిఆర్ఎస్ ఎఫ్, ఎన్ డి ఎస్ ఎఫ్ నాయకులు బయన్న,ప్రవీణ్,కన్నా,చిన్న,నాయుడుపాల్గొన్నారు

# యోగా తో సంపూర్ణ ఆరోగ్యం



నంద్యాల ప్రతినిధి. జూన్ 20. పల్లె వెలుగు :11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు శాంతినికేతన్ స్కూల్ ఆవరణంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి రామక ృష? విద్యా సంస్థల అధినేత రామక ృషా?రెడ్డి శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత. సుధాకర్ యోగా కన్వీనర్ నిమ్మకాయల సుధాకర్ పాల్గొనడం జరిగింది.నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం యోగ అని ,యోగా తో సంపూర? ఆరోగ్యం లభిస్తోందన్నారు.అదేవిధంగా యోగ అనేది వయసుకు సంబంధం లేదు. యోగ అనేది ప్రతి ఒక్క మనిషికి ఆరోగ్యాన్నిస్తోందని అభిరుచి మధు అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ నాయకులు. తూము శివారెడ్డి టౌన్ పట్టణ అధ్యక్షుడు. లక్ష్మారెడ్డి ,రమణ,ఎర్రమల బాలముని. చింత నాగేశ్వరరావు. గుర్రాల చిన్నయ్య. తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




# పొగాకు రైతులను ఆదుకోండి.



## కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల. పొగాకు కొనుగోలు చేపట్టి రైతుల వద్ద ఉన్న పొగాకు కొనుగోలు చేపట్టకపోతే రైతులు మరీ ముఖ్యంగా కౌలు రైతులు పరిస్థితి చాలా దీనంగా మారుతున్న నేపథ్యంలో, ఈ పంట కొనుగోలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని నంద్యాల జిల్లా రైతులను ఆదుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి కి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నంద్యాల జిల్లాలోని పలు మండలాలకు చెందిన పొగాకు ఉత్పత్తి రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ ని కలిసి పొగాకు రైతుల కష్టాలను, ఇబ్బందులను కలెక్టర్ కి బొజ్జా వివరించారు. నంద్యాల జిల్లాలో పొగాకు పంట సాగుబడి ఆరు దశాబ్దాలుగా జరుగుతూనే ఉందని అన్నారు. పొగాకు పంటను వివిధ కంపెనీలు నంద్యాల, ఒర్వకల్లు, చిలకలూరిపేట తదితర కేంద్రాలలో కొనుగోలును కొనసాగిస్తున్నాయి. కంపెనీలు రాతపూర్వకంగా, మౌఖికంగా చేసుకున్న ఒప్పందాల ప్రకారమే కాకుండా, వ్యవస్థీక ృతం కానీ (%బఅశీతీస్త్రుఅఱంవ%) ఏజెంట్ల ద్వారా కూడా పొగాకు కొనుగోలు దశాబ్ద కాలంగా కొనసాగిస్తూనే ఉన్నాయని ఈ విధాన ప్రకారమే నంద్యాల జిల్లాలో రైతులు ప్రధానంగా "కె ఎఫ్.సి" రకం పొగాకు సాగు చేయడం జరిగిందని ఆయన వివరించారు. కానీ గతంలో అనేక దశాబ్దాలుగా కొనుగోలు చేసిన కంపెనీలు వారి యొక్క వ్యవస్థీక ృతం కానీ (%బఅశీతీస్త్రుఅఱంవ%) ఏజెంట్లు ఈ సంవత్సరం రైతుల పండించిన పొగాకు కొనుగోలు పై ఆసక్తి చూపడం లేదని తెలిపారు. ఈ విధంగా కొనుగోలు చేయని కె ఎఫ్ సి రకం పొగాకు సుమారుగా 40000 క్వింటాళ్లు ఉంటుందని, కొనుగోలు జరగక రైతుల వద్ద మిగిలిపోయిన పొగాకు సుమారు 60 కోట్ల రూపాయల విలువ ఉంటుందని, రైతుల వద్ద ఉన్న పొగాకు కొనుగోలు చేపట్టకపోతే రైతులు మరీ ముఖ్యంగా కౌలు రైతులు పరిస్థితి చాలా దీనంగా మారుతున్న నేపథ్యంలో, ఈ పంట కొనుగోలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి ఆయన విజ్ఞప్తి చేసారు. పండిన పొగాకు పంటను వాతావరణం నుండి రక్షించుకునే ఏర్పాటులో భాగంగా పంట పొలాలలోనే తాత్కాలిక ప్లాస్టిక్ సీట్ల క్రిందనే రైతులు నిలువ చేసుకొని ఉన్నారనీ, వర్షాకాలం మొదలైన నేపథ్యంలో ఈ పంటను రక్షించుకోవడం మరియు ఈ సంవత్సరానికి పంట పొలాలను తయారు చేసుకోవడానికి రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను ఆయన కలెక్టర్ ద ృష్టికి తీసుకొచ్చారు. అంతేగాక తెచ్చిన అప్పులు తీర్చడానికి, ఈ సంవత్సరం పంట పెట్టుబడులకు కూడా ఈ పొగాకు తక్షణమే అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులకు ఉందని కావున రైతుల దగ్గర ఉన్న పొగాకును కంపెనీల ద్వారా తక్షణమే కొనుగోలు చేయించడం ద్వారా గాని లేదా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనీ ఈ విషయంలో కలెక్టర్ ప్రతేక చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ విషయమై కలెక్టర్ నంద్యాల జిల్లాలో పొగాకు రైతుల కష్టాలపై సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వానికి తెలియచేయడమేగాక, పొగాకు కంపెనీ వారితో సంప్రదించి రైతులను ఆదుకుంటామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారితో నివేదిక తెప్పించుకుని ఉన్నతాధికారులకు పంపిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మరియు కలెక్టర్ ని కలిసిన బ ృందంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, పొగాకు ఉత్పత్తి దారుల సంఘం నాయకులు అమరేంద్రారెడ్డి, మధుసూధన్ రెడ్డి, చిన్న గోకారి, వెంకటసుబ్బయ్య, మధుగోపాల్, క్రిష?మహేశ్వరరెడ్డి, శ్రీనివాసులు మరియు వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎం.పి బస్తిపాటి నాగరాజు సోషల్ మీడియా ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..ప్రజా సేవ , సామాజిక న్యాయం , సమ్మిళిత అభివ ృద్ధి పట్ల ముర్ము గారి ఆచంచలమైన నిబద్ధత అందరికి బలాన్నిస్తుందని ... ఆమెకు భగవంతుడు సంపూర? ఆయురారోగ్యాలను ప్రసాధించాలని ప్రార్థిస్తున్నానని ఎక్స్ ద్వారా తెలిపారు..

## శక్తి యాప్ డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ మరియు ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు.

### మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు .



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నేడు డిస్టిక్ హెడ్ క్వార్టర్ మరియు సబ్ డివిజనల్ శక్తి టీం ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ జయరాం గారు తన సిబ్బందితో ఎన్జీవోస్ కాలనీ నలంద జూనియర్ కాలేజ్ నందు అక్కడ చదువుతున్న ఆడపిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి తద్వారా శక్తి టీం ప్రాధాన్యత 112 మరియు 1930 సైబర్ నేరాలపై అవగాహన ఫోక్సో చట్టాలపై అవగాహన చైల్డ్ మ్యారేజెస్ ఈవ్ టీజింగ్ మరియు ర్యాగింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. వన్ స్టాప్ సెంటర్ ప్రాధాన్యత గురించి వాళ్లకు అవగాహన కల్పించడం జరిగినది. అమ్మాయిల సెల్ ఫోన్లలో శక్తి యాప్ లో డౌన్లోడ్ చేసుకోవాలని వారికి శక్తి యాప్ యొక్క ప్రాధాన్యత గురించి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా సబ్ డివిజనల్ శక్తి టీం మరియు డిస్టిక్ హెడ్ క్వార్టర్ శక్తి టీం సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి సహకరించిన నలంద కాలేజ్ ప్రిన్సిపాల్ ని అభినందించడం జరిగినది.



## ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా గడిచిన 48 గంటల్లో జిల్లాలో విస్తృత తనిఖీలు.

**బహిరంగ మద్యపానం చేస్తున్న వారిపై 116 కేసులో నమోదు.**

**మద్యం సేవించి వాహనాలు నడిపిన 57 మందిపై చట్ట ప్రకారం చర్యలు.**

**మోటార్ వాహన చట్టం ఉల్లంఘించిన 469 వారికి 2,99,810/- రూపాయల జరిమాన.**

**బహిరంగ మద్యపానం,జూదం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక డ్రోన్ నిఘా.**



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఎనోర్స్మెంట్ లో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్త ృత తనిఖీలు నిర్వహించి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా గడిచిన 48 గంటలలో నిర్మానుష్య ప్రదేశాలు, తోటలు, పట్టణ/ గ్రామ శివారు ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించిన వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా మరియు విస్త ృత తనిఖీల ద్వారా 116 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు, ప్యాపిలి పోలీస్ స్టేషన్ పరిధిలో పోతుదొడ్డి గ్రామం నందు కోడి పందాలు నిర్వహిస్తున్న ఆడుతున్న 04 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 2కోళ్లను, 1800/- రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నాటు సారా నిర్మూలనలో భాగంగా నాటు సారా విక్రయదారులపై 02 కేసులు నమోదు నమోదు చేసి 94 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.గ్రామాలలో సారా విక్రయ దారులకు మరియు ప్రజలకు వాటి వలన కలిగే దుష్ప్రభావాలపై పోలీసు అధికారులు విస్త ృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలను నివారించుటలో భాగంగా మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన 469 మందికి 2,99,810/-రూపాయల జరిమాన విధించడంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన 57 మంది పైన చట్ట ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గ్రామసభలు నిర్వహించి గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా అందరూ ఐకమత్యంతో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసు వారిని సంప్రదించాలని వారు పరిష్కారం చూపిస్తారని తెలియజేశారు అంతేకాక రోడ్డు ప్రమాదాలు సైబర్ క్రైమ్ నేరాలు బాల్యవివాహాలు మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటి గురించి ప్రజలలో చైతన్యం కలిగించడం జరిగింది. జిల్లాలో ఎవరైన చట్ట వ్యతిరేక మరియు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## విద్యా సామాగ్రి అమ్ముతున్న స్కూళ్లను సీజ్ చేయాలి...

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్..



ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 20 ప్రొద్దుటూరు పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎం ఈ ఓ సావిత్రి మేడం గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు, సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా విద్యా సామాగ్రి అమ్మకాలు కొనసాగిస్తున్నారు ఒక్కో విద్యార్థి దగ్గర బుక్స్ నోట్ బుక్స్ కోసం ఐదు వేల నుండి పదివేల వరకు వసూలు చేస్తా ఉన్నారు, ఇవే కాకుండా అదనంగా బ్యాక్, యూనిఫామ్, షూ బెల్ట్ వంటివి అమ్ముకుంటూ ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ మోతాదులో వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, స్కూల్ ఫీజు కంటే బుక్స్ ఫీజు ఎక్కువైతుందని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారని వారన్నారు, తక్షణమే ప్రొద్దుటూరు పట్టణంలోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ నిర్వహించి స్కూల్స్ లోనే ఒక అంగడి ఏర్పాటు చేసుకొని విద్యా సామాగ్రి అమ్ముకుంటున్న వాటిని సీజ్ చేసి ఇటువంటివి పునరావ ృతం కాకుండా అరికట్టాలని ఇటువంటి పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలియజేస్తున్నాం.....

## 25 వేల మంది విద్యార్థులతో సూర్యనమస్కారాల ప్రపంచ రికార్డు... ఇది గర్వించాల్సిన రోజన్న మంత్రి నారా లోకేశ్

మనమంతా గర్వపడాల్సిన రోజని, యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూసిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 25 వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేసి చరిత్ర స ృష్టించారని ఆయన కొనియాడారు. కూటమి ప్రభుత్వం జూన్ 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లాకు చెందిన 25 వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు స ృష్టించే దిశగా అడుగులు వేశారు.

# 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని కోరుతూ కార్మిక సంఘాల రాస్తారోకో.

## కార్మికుల ను విస్మరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం ఖాయమని హెచ్చరిక.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. మే డే సూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని కోరుతూ సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నూనెపల్లి-కోవెలకుంట్ల జంక్షన్ లో అరగంట పాటు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట. మద్దులు, పట్టణ కార్యదర్శి కె. మహమ్మద్ గౌస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురాంమూర్తి,జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఐఎఫ్టియు నాయకులు చౌడప్ప, ఆనంద్, రాంబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం, సిఐటియు నాయకులు జైలాన్, ఏఐటియుసి పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు వీరితోపాటు కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు 70 మందికి పైగా పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ లక్షలాదిమంది కార్మికులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తుంటే అక్కడ ఉన్న ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొంట సంస్థలకు అనుకూలంగా వ్యవహరించి వేలాది మంది కార్మికులను బలిగొందని ఆ నెత్తుటి మరకలు నుంచి పుట్టిన ఎర్రజెండా నాటి నుండి నేటి వరకు ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని పోరాటం చేయడం జరుగుతుందని బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులకు కార్పొరేటర్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం కార్మికుల పైన కక్షగట్టి ఎనిమిది గంటలకు పైగా 10 12 నుండి 14 గంటల వరకు పనులు చేయాల్సిందే అని నిర?యం చేయడం చాలా దుర్మార్గమని కార్మికులను రోబోలుగా చూస్తున్నారు. కానీ కార్మికుల ఆరోగ్య పరిస్థితులను అర్థం చేసుకోవడంలేదని, కేవలం లాభార్జన ధ్యేయంగా పనిచేస్తున్న కార్పొరేటు పెట్టుబడిదారుల సంస్థలకు ప్రభుత్వాలు వత్తాసు పలకడం కార్మికులను నాశనం చేయడం, నయా బానిసలుగా చేయడం కోసమే అని అన్నారు మోడీ ప్రభుత్వం చెప్పిందే తడవుగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం




ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ ఆపై 12 నుండి 14 గంటలు పని చేయాలి అని నిర?యం కేబినెట్లో తీసుకోవడం సరైంది కాదని వెంటనే కేబినెట్ నిర?యాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన ప్రభుత్వమే కార్మికులను రోబోలుగా తయారు చేసే దుర్మార్గమైన విధానాలను మానుకోవాలని లేకుంటే దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# యోగ సాధన తో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో యోగాంధ్ర - 2025 కార్యక్రమం విద్యార్థులకు అవగాహన కల్పించుటకు పూజ్యశ్రీ ఎలీలీషి ప్రభాకర్ విద్యా కేంద్రం (%=ూ.ఎ.ఖ% ), కర్నూలు సిద్ధ సమాధి యోగ ఆచార్యులు ఎ.కమలాకర రావు పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు యోగ ప్రాముఖ్యత, యోగ ఆవశ్యకత గురించి విద్యార్థులకు తెలియజేశారు. 16 నుండి 20 తేదీ వరకు ప్రతిరోజు ప్రాక్టీస్ కార్యక్రమం,21- 06- 2025 న పాఠశాలలోఅంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం విజయవంతం చేయుటకు తగు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జూన్ 21 న జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ

## జిల్లాలో 5264 వెన్యూ ల్లో యోగా దినోత్సవం రిజిస్ట్రేషన్ చేసుకున్న పౌరులందరూ రేపటి రోజున యోగా దినోత్సవం లో పాల్గొనండి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జూన్ 21 న జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 21 నుండి ఈ రోజు వరకు యోగాంధ్ర పేరుతో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పలు కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జూన్ 21 వ తేదీన జిల్లా వ్యాప్తంగా 5264 వెన్యూ ల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు.. శనివారం ఉదయం 7 గంటల నుండి యోగా ప్రదర్శనలను నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలో దాదాపు 12 లక్షల మంది పౌరులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.. జిల్లా స్థాయిలో కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియం లో 5 వేల మందితో యోగా దినోత్సవం నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు.. జిల్లా వ్యాప్తంగా



రిజిస్ట్రేషన్ చేసుకున్న పౌరులందరూ రేపటి రోజున యోగా దినోత్సవం లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# దొర్నిపాడుతాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా రెవిన్యూ దినోత్సవం

## విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులకు ఘన సన్మానం



మండల కేంద్రమైనదొర్నిపాడు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తాసిల్దార్ సుభద్ర ఆధ్వర్యంలోఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందరరేగా తాసిల్దార్ సుబద్ర మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ అన్ని శాఖలకు వెన్ను ముఖ లాంటిది అన్నారు. ప్రతిక్షణం ప్రజా సేవలో ఉండి అన్ని పనులను నెరవేర్చే శాఖ అన్నారు, ప్రజలకు రెవిన్యూ సిబ్బంది ఏ విధంగా సేవ చేయాలో తెలియజేసే విధంగా వారి చేత ప్రతిజ్ఞ చేయించారు,ఈ రోజు రెవెన్యూ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ రోజు దొర్నిపాడు మండలం రెవెన్యూ కార్యాలయం లో పనిచేసి రిటైర్డ్ ఐన విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులను సన్మానించడం గొప్ప భాగ్యంగా భావిస్తున్నాముఅన్నారు, డిప్యూటీ తాసిల్దార్. మాధవ మా ట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ పురాతనం అయిందన్నారు, బ్రిటిష్ వారు రాజులు పరిపాలించిన నాటి నుండే రెవెన్యూ వ్యవస్థ ఉండేది అన్నారు, నిజాం కాలం లో భక్త రామదాస్ రెవెన్యూ అధికారిగా పనిచేసాడు అన్నారు. బ్రిటిష్ కాలం లో థామస్ మన్రో రెవెన్యూ అధికారిగా విశిష్ట సేవలు అందించి కలెక్టర్ గా మన్ననలు పొందరన్నారు,ప్రజల పుట్టుక నుండి మరణం వరకురెవెన్యూ శాఖ తో ముడిపడి ఉందన్నారు, తాసిల్దార్ అంటే మండల ఎక్సక్యూటివ్ మేజిస్ట్రేట్ అన్నారు. అనంతరంవిశ్రాంత ఉద్యోగులను సన్మానించారు, సన్మానం పొందిన వారురిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్. సువర?, రిటైర్డ్ వి,ఆర్వో లు.సాయిబాబా రెడ్డి, మద్దిలేటి స్వామి, శివరామయ్య, జూనియర్ అసిస్టెటెంట్. గోవింద్, వి ఆర్ ఎ తిరుపేలు, బాషా ,ఇతరవి,ఆర్, ఎ లతోపాటు కొండాపురం గ్రామానికి చెందిన రైతు నేతీ సంజీవ వరప్రసాద్ లను సన్మానించారు, ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ గోపాల్, వీఆర్వో లు. సాంబశివుడు, నారాయణ స్వామి,నాగేష్, రేవనూరు, మురళి, ప్రవీణ్, సావిత్రి మండల సచివాలయ సర్వేయర్లుఇతర సిబ్బంది పాల్గొన్నారు




# కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల, సీఐటీయూ



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల-కార్మికుల హక్కులను హరించివేసి కార్మిక 44 చట్టాలను నాలుగు సివిల్ కోడ్ లను రద్దు చేయాలని 2025 జూలై 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో సమ్మె సంబంధించినటువంటి వాల్ పోస్టులను సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి ఏసురత్నం, ఏ నాగరాజు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి, మద్దులు సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శిలు వి, బాల వెంకట్ లింగం, తిరుపతయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాయక్ ప్రజా సంఘాల జిల్లా నాయకులు పి నరసింహ జై లాన్ లతో కలిసి వాల్ పోస్టర్లు ను విడుదల చేయడం జరిగింది . ఈ సందరరేగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు కార్మికులను కట్టు బానిసల్లగా చేయడానికి 44 కార్మిక చట్టాలను నాలుగు సివిల్ కోడ్ ల మార్చి కార్మిక హక్కులను హరించే విధంగా ఉండే విధానాన్ని వెతిరేకిస్తూ దేశవ్యాప్తంగా 11 కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయని అన్నారు. ఈ దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని, ఈ నాలుగు సివిల్ కోడ్ లు అమలు అయితే ట్రేడ్ యూనియన్ చట్టం 1926, అలాగే పారిశ్రామిక వివాదాల చట్టం 1947, స్టాండింగ్ ఆర్డర్ చట్టం ఈ మూడు చట్టాలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు . అలాగే కనీస వేతనాలు చట్టం, వేతనాల చెల్లింపు చట్టం, బోనస్ చెల్లింపు చట్టం, సమాన పనికి సమాన వేతనం లాంటి కార్మికులకు గుండెకాయ లాంటి చట్టాలను నిర్వీర్యం చేసే పద్ధతిలో ఈ బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తా ఉందని దీనికి వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు అందరూ జూలై 9 వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ప్రజాసేవలో రెవెన్యూశాఖ కీలకం..





## ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు.. తహసిల్దార్ పి.రమాదేవి..

మహానంది, పల్లె వెలుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి రెవెన్యు శాఖ అత్యంత కీలకమని తహసిల్దార్ పి. రమాదేవి పేర్కొన్నారు.శుక్రవారం మహానంది తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా తహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ శాఖల్లో రెవెన్యూ ఎంతో కీలకమైందన్నారు. ప్రజలకు సేవ చేయడంలో రెవెన్యూ ముందంజలో ఉంటుందన్నారు. సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవెన్యూశాఖ స్పందించి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్క రెవెన్యూ ఉద్యోగి రోజురోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకొని, విధులు నిర్వహిస్తే అదుతేమైన ఫలితాలు ఉంటాయన్నారు. రెవెన్యూ కార్యాలయ సంబంధిత సేవలను రైతులకు, మండల ప్రజలకు, నాయకులకు వివరించారు.రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ కామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..రెవెన్యూశాఖ చరిత్ర, విశిష్టతను వివరించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు మరిన్ని మంచి సేవలను అందించేలా చట్టాలపై విస్తృత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విశ్రాంత తహసిల్దార్ జనార్ధన్ శెట్టి మాట్లాడుతూ..రెవెన్యూ శాఖ ప్రజలకు సేవ చేయడంలో పగలు, రాత్రి అప్రమత్తంగా ఉంటుందన్నారు. జననం నుండి మరణం వరకు రికార్డులను భద్రపరచడానికి,రికార్డుల నిర్వహణ, పన్నుల వసూలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ సిబ్బంది పాత్ర కీలకమని తెలిపారు. సేవా సూర్తితో విధి నిర్వహణ శాఖ ప్రతిష్టను పెంచుతుందన్నారు. రెవెన్యూ అధికారులు మారుమూల, సున్నితమైన ప్రాంతాలకు వెళ్లి విధులను దోషరహితంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం రెవెన్యూ దినోత్సవంను పురస్కరించుకుని మహానంది తహసిల్దార్ రమాదేవి, విశ్రాంత తహసిల్దార్ జనార్దన్ శెట్టిలను కార్యాలయ సిబ్బంది, మండల నాయకులు వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వోలు జేజి బాబు, చలమయ్య, టిడిపి నాయకులు భూపతి రామచంద్రుడు, తోట కిట్టు, జనార్దన్ రెడ్డి, కాకర్ల శివ, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# గడివేముల తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా రెవిన్యూ దినోత్సవ వేడుకలు..

## విశ్రాంత రెవెన్యూ సిబ్బందికి సన్మానాలు

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలో ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక చేపట్టిన రెవెన్యూ సదస్సులను తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగానిర్వహించారు, ఈ సందరరేగా ప్రజాపరిపాలనలో రెవెన్యూ శాఖ ఎంతో కీలకమని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆశాఖ ఉద్యోగులు సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. బ్రిటీష్ పాలనకు ముందే మనదేశంలో రెవెన్యూ వ్యవస్థ ఉండేదని అన్నారు. ఆనాటి నుంచి నేటివరకు ప్రజాపరిపాలనలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకంగా పనిచేస్తోందని వివరించారు. రెవెన్యూశాఖ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే రెవెన్యూ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టినట్లు వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకోవడంతో పాటు గని గ్రామానికి చెందిన వీఆర్ఏ, దైవాదినం మరియు రిటైర్డ్ వాచ్మెన్ సుంకన్న ను తాసిల్దార్ కార్యానికి ఉత్తమ సేవలందించిన ఇద్దరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు సిబ్బంది పాల్గొన్నారు.






# తక్షణమే నిరుద్యోగ భృతి మూడు ఇవ్వాలి

## యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వైస్సార్సీపీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు,జక్కంపూడి రాజ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, బైరెడ్డి సిదార్థ రెడ్డి,రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు ఈ నెల 23వ తేదీన న చేయబోయే యువత పోరు పోస్టర్ ని శు క్రవారం కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్.వి.మోహన్ రెడ్డి,కర్నూలు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు వై.శివారెడ్డి ఆధ్వర్యంలో యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వై.శివారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యువతను తీవ్ర స్థాయిలో మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలండర్ విడుదల చేస్తామని, యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.మహిళలకు ఉచిత బస్సు,నెలకు రూ.1800 ఇస్తామని చెప్పారు.కాని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయింది.కాని ఏ ఒక్కటి కూడా అమలు పరచలేదని మండిపడ్డారు.ప్రస్తుతం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం నిరుద్యోగ యువతకు నెలకు మూడు వేలు భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యువత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కావున కార్యక్రమానికి పెద్దఎత్తున యువత హాజరై జయప్రదం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ధరణి,నియోజకవర్గ యూత్ వింగ్ ప్రెసిడెంట్లు బాలు కర్నూల్,దుర్గ పాణ్యం,వెంకటేష్ కోడుమూరు,నజీర్ ఎమ్మిగనూరు,రాజశేఖర్ రెడ్డి మంత్రాల యం,అశోక్ రెడ్డి పత్తికొండ,నాయకులు సాయి,మధు,మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




# ఊదిబత్తి పై 60 రకాల సూక్ష్మ యోగాసనాలు -చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్





నంద్యాల ప్రతినిధి. జూన్ 20 . (పల్లె వెలుగు):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఊదిబత్తి చుట్టూ 60 రకాల సూక్ష్మ యోగాసనాల చిత్రాలు మైక్రో బ్రష్ ద్వారా బ్లాక్ పెయింటింగ్ తో 3 గంటల సమయంలో వేశారు. ఈ యోగ సూక్ష్మ చిత్రాలన్ని ఒకే ఊదిబత్తి పై వేశారు. ఈ అదుతేమైన చిత్రం అందరిని ఆకట్టుకుంటుంది అబ్బుర పరస్తుంది. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ధ్యానం, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, యోగాసనాలు ఇవన్ని యోగా పద్ధతి లోని భాగమే. యోగా ద్వారా ఒత్తిడిని జయించవచ్చు. యోగా ఏకాగ్రతను పెంచుతుంది. యోగా సాధన ద్వారా ఎముకలు, కండరాలు ద ృడంగా వుంటాయి. మెదడు యొక్క సామర్థ్యన్ని మెరుగు పరుస్తుంది. దాని వలన మతిమరుపు ఉండదు. రక్త పోటును తగ్గిస్తుంది. గుండె యొక్క ఆరోగ్యాన్ని పెంచుతుంది. మనిషి సంపూర? ఆరోగ్యం వుండాలంటే యోగా చేయాలి. యోగా వలన ఎన్నో ఉపయోగాలు వున్నాయి కాబట్టి మన దిన చర్యలో భాగంగా యోగాను చేర్చుకొండి. మన భారత దేశంలో యోగా వారసత్వ సంపద. వేల సవత్సరాల నుండి మహాఎళిళీషులు, మహనీయులు ఇలా ఎంతో మంది యోగాను ఆచరించి ఆరోగ్యంగా వందల సవత్సరాలు జీవించరని చరిత్ర చెబుతుంది.2014 లో ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి తీర్మానం చేసింది. దీన్ని ప్రతిపాధన చేసింది మన భారత దేశమే. ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యంగా, ఆనందం గా జీవించాలి.

# 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని ధర్నా




## కార్మికుల ను విస్మరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం ఖాయమని హెచ్చరిక,(సీఐటీయూ)

గూడూరు పల్లెవెలుగు జూన్ 20 మే డే సూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని కోరుతూ గూడూరులో సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో సిఐటియు నాయకులు దానం అన్న అధ్యక్షతన కార్మికులతో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు డివిజన్ కార్యదర్శి జే,మోహన్ మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ లక్షలాదిమంది కార్మికులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తుంటే అక్కడ ఉన్న ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొంట సంస్థలకు అనుకూలంగా వ్యవహరించి వేలాది మంది కార్మికులను బలిగొందని ఆ నెత్తుటి మరకలు నుంచి పుట్టిన ఎర్రజెండా నాటి నుండి నేటి వరకు ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని పోరాటం చేయడం జరుగుతుందని బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులకు కార్పొరేటర్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం కార్మికుల పైన కక్షగట్టి ఎనిమిది గంటలకు పైగా 10,12,నుండి 14 గంటల వరకు పనులు చేయాల్సిందే అని నిర?యం చేయడం చాలా దుర్మార్గమని, కార్మికులను రోబోలుగా చూస్తున్నారు. కానీ కార్మికుల ఆరోగ్య పరిస్థితులను అర్థం చేసుకోవడంలేదని, కేవలం లాభార్జన ధ్యేయంగా పనిచేస్తున్న కార్పొరేటు పెట్టుబడిదారుల సంస్థలకు ప్రభుత్వాలు వత్తాసు పలకడం కార్మికులను నాశనం చేయడం, నయా బానిసలుగా చేయడం కోసమే అని అన్నారు, మోడీ ప్రభుత్వం చెప్పిందే తడవుగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ ఆపై 12 నుండి 14 గంటలు పని చేయాలి అని రాష్ట్ర కేబినెట్లో నిర?యం తీసుకోవడం సరైంది కాదని వెంటనే కేబినెట్ నిర?యాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన ప్రభుత్వమే కార్మికులను రోబోలుగా తయారు చేసే దుర్మార్గమైన విధానాలను మానుకోవాలని లేకుంటే దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారుఠికార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేష్, మునప్ప, కొమ్మురాజు, హమాలి సంఘం అధ్యక్షుడు క ృపానందం, చిరంజీవి,కార్మికులు సుధాకర్, ప్రభుదాస్, జైలు, నవీన్, ప్రదీప్, మరియు హమాలి కార్మికులు పాల్గొన్నారు

# సౌభాగ్య పౌడరు తాగి లక్ష్మీదేవి మృతి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 20 బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన బోయ లక్ష్మీదేవి అనే మహిళ కల్లాపి చల్లే సౌభాగ్య పౌడర్ తాగి మ ృతి చెందిందని పోలీసులు తెలిపారు. లక్ష్మీదేవి వైఎస్ఆర్ ప్రభుత్వం లో ఎర్రగుంట్ల గ్రామంలో వాలంటీర్ గా పనిచేస్తూ ఉండేదని తెలుస్తుంది. గత కొద్ది కాలంగా లక్ష్మీదేవికి మతిస్థిమితం సరిగా ఉండేది కాదని ఈ కారణంగా సౌభాగ్య పౌడర్ తాగి మ ృతి చెందిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు మ ృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# నంద్యాల సబ్ జైలు లో అంతర్జాతీయ యోగా డే



నంద్యాల ప్రతినిధి. జూన్ 20 . (పల్లె వెలుగు ):అఖిల భారత వాణిజ్య పరిశ్రమల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సల్ల రమేష్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజా హుస్సేన్ ఆధ్వర్యంలో నంద్యాల సబ్ జైలు నందు అంతర్జాతీయ యోగా డే ను పురస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బాబాను ,లాయర్ రామచంద్రరావు ,బిజెపి రాష్ట్ర నాయకులు మేడా మురళీధర్, మధుర స్వీట్స్ చైర్మన్ లింగా రెడ్డి ,యోగా మాస్టర్ రమేష్ ,బద్రి శెట్టి రవికుమార్, ఇమ్మడి వెంకట రామక ృష?డు,దయాకర్,ఈపూరి మోహన్ ,ప ృథ్వీరాజ్ మరియు సబ్ జైలు సూపరాండెంట్ గురు ప్రసాద్ రెడ్డి ,డిప్యూటీ జైలర్ షేక్ బాబు ,అడిషనల్ సబ్ ఇన్స్పటర్ శ్రీనివాస్ జైలు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నంద్యాల ప్రతినిధి. జూన్ 20 . పల్లెవెలుగు):స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ యూనియన్ పిలుపుమేరకు కామ్రేడ్ తారకనాథ్ వర్ధంతి సందఠరేగా మరియు స్టేట్ బ్యాంకు 70 సంవత్సరాల వేడుక సందఠరేగా స్థానిక నంద్యాల శ్రీనివాస సెంటర్లోని స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ఆవరణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని నంద్యాల రీజియన్ రీజినల్ సెక్రటరీ కామ్రేడ్ వెంకటేశ్వర్లు మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ కామ్రేడ్ కిరణ్ తెలిపారు.ఈ రక్తదాన శిబిరాన్ని స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్ , హెచ్ఆర్ మేనేజర్ కేశవ గౌడ్ , బ్రాంచ్ చీఫ్ మేనేజర్ రాఘవ యాదవ్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ శిబిరంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, కోశాధికారి నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ సహదేవుడు, రెడ్క్రాస్ కర్నూల్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, రెడ్ క్రాస్ నంద్యాల కర్నూలు సిబ్బంది పాల్గొనగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు అధికారులు కస్టమర్లు దాదాపు 71 మందికి పైగా రక్తదానం చేయగా, ఇందులో 18 రక్తం యూనిట్లు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందఠరేగా రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు 70 సంవత్సరాల వేడుక సందఠరేగా దేశవ్యాప్తంగా 70 వేల యూనిట్ల సేకరణ లక్ష్యంగా స్టేట్ బ్యాంకు రెడ్ క్రాస్ సంయుక్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు స్టేట్ బ్యాంక్ అధికారులు మరియు అమరావతి రీజనల్ స్టాఫ్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ నంద్యాల రీజనల్ సెక్రటరీ కామ్రేడ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ తారకనాథ్ వర్ధంతి సందఠరేగా స్టేట్ బ్యాంకు సంబంధించిన ఉద్యోగులు కూడా రక్తదాన శిబిరంలో



పాల్గొన్నారనీ తెలిపారు.రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు వారు ఉద్యోగులు అధికారులు కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషదగ్గ విషయమని రక్తదానం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఏ శిబిరం నుండి నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తాన శిబిరాల నుండి నంద్యాల ప్రభుత్వాసుపత్రికి 30 శాతం రక్తం యూనిట్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.అంతేకాకుండా రెడ్ క్రాస్ లో రిజిస్టర్ చేసుకున్న తలస్మియా బాధితులకు రక్తం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# రోజూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం







## యోగ దినోత్సవంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పిలుపు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రతిరోజు యోగా ఆసనాలు వేయడం ద్వారా సంపూర? ఆరోగ్యంగా ఉండొచ్చని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శు క్రవారం ఆయన ఖానా ఖజానా వద్ద స్ట్రీట్ యోగలో పాల్గొని ఆసనాలు చేశారు. అదేవిధంగా స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని మెప్మా ఆర్పిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా కమిషనర్ మాట్లాడుతూ.. మానవుడి ఆరోగ్యానికి సంబంధించి యోగ మన దేశ వారసత్వమని, దీనిని ప్రజలు క్రమం తప్పకుండా ప్రతిరోజు ఆసనాలు వేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు. గడిచిన నెల రోజులుగా యోగ మాసోత్సవంలో భాగంగా అనేక చైతన్యపరమైన కార్యక్రమాలను నిర్వహించామని, ప్రతి సచివాలయ పరిధిలో ఉచిత యోగ ఆసనాల శిక్షణ ఇచ్చామన్నారు. 2.50 లక్షలకు పైగా ప్రజలు యోగ శిక్షణకు నమోదు చేసుకోగా, మూడు దశల్లో మూడు రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అవుట్ డోర్ స్టేడియంలో 5 వేల మందితో యోగ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి సచివాలయాల పరిధిలో యోగ డే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, ఆదిశగా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్న రాముడు, మెప్మా పీడీ వెంకట నాగశివలీల, యోగభ్యాసకులు అవినాష్, లలిత కళా సమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, తదితరులు పాల్గొన్నారు.



# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం..

## ప్రిన్సిపాల్ లక్ష్మణరావు..

మహానంది, పల్లె వెలుగు యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని తిమ్మాపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణరావు విద్యార్థులకు సూచించారు. ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యార్థుల చేత యోగాసనాలను వేయించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ.. సంపూర? ఆరోగ్యం కోసం యోగాసనాలు వేయాలని అన్నారు. ప్రస్తుత జీవనశైలిలో వచ్చిన మార్పుల వలన ప్రజలు అనేక రకాలైన రోగాల బారిన పడుతున్నందున ఈ తరుణంలో యోగాను ప్రతి ఒక్కరు ఆచరించుటకు గాను మానవాళికి యోగా విశిష్టతను, ప్రాముఖ్యతను తెలియజేసి శరీరాన్ని, మనస్సును శుద్ధిచేసి సంపూర? ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు యోగ దోహదపడుతుందన్నారు. యోగా గురువు మిద్దె రమణ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీర్ భాష, మౌనిక, క ృష?మూర్తి , ఆర్ఎస్ఎస్ నాయకులు లక్కాకుల చిన్న కాశయ్యా, ఉపాధ్యాయ పాల్గొన్నారు.



# శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడుదాం.

## ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్

గూడూరు పల్లెవెలుగు జూన్ 20 భారత్ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర అఖిల భారత మహాసభల సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్ గూడూరు మండల కార్యదర్శి కాజావలి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు గడుస్తున్నా విద్య అందని ద్రాక్షాగా మారింది. ప్రస్తుతం సమాజంలో ఎన్ని అసమానతలు అంతరాలు ఉన్నాయో అన్నింటిని నేటి విద్యారంగం కళ్ళకు కట్టినట్టు చూపిస్తుంది. విద్యపై ప్రభుత్వాలు తమ భాధ్యతను మరిచి కార్పోరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. ప్రభుత్వ విద్యపై సవతి తల్లి ప్రేమను కురిపిస్తున్నారు. విద్యా రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానంతో కార్పోరేటీకరణ, కషాయికరణ, కేంద్రీకరణ దిశగా అడుగులు వేస్తున్నది. పాఠ్య పుస్తకాల్లో చరిత్రను వక్రీకరిస్తున్నారు. స్వాతంత్ర సమరయోధులు మహా నాయకులు, దేశభక్తుల చరిత్రను వక్రీకరిస్తున్నారు. సోషలిజం, లౌకికవాదం అంశాలను రాజ్యాంగం నుండి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. గత కాంగ్రెస్ హయాంలో రాజ్యాంగం 42వ సవరణ ద్వారా ఉన్నత విద్యను రాష్ట్ర జాబితా నుండి ఉమ్మడి జాబితాకి బదిలీ చేశారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం తన గుప్పెట్లోకి తీసుకుంటుంది. ఇది పూర్తిగా రాజ్యాంగ సూర్తికి విరుద్ధం. రాష్ట్రాల హక్కులను కాలరాయడమే కాకుండా ఇది పూర్తిగా ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ మూల సూత్రాలను బలహీనపరుస్తున్నది. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం ఒకొక్కటిగా తన ఆధీనంలోకి తీసుకుంటూ రాష్ట్రాలపై బలవంతంగా రుద్దుతుంది. ఈ ఎన్ పిని తమిళనాడు, కేరళ రాష్ట్రాలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. అందువలన ఈ రాష్ట్రాలపైన ఆర్ధికంగా వివక్షతను చూపుతుంది. ఎన్ఏపిలో భాగంగా నాలుగేళ్ళ డిగ్రీ, ఇంటర్న్షిప్పు అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా దీనిని అమలు చేస్తున్నారు. ఏ సంవత్సరంలో పాస్ అయిన విద్యార్థి బడిమధ్యలో మానేసేందుకు మార్గం సుగుమం చేసారు. దీనితో డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉంది. ఆన్లైన్ విద్యను ప్రోత్సహిస్తున్నారు. విసి నియామకాల్లో యూజిసి నూతన మార్గదర్శకాలు వెల్లడించింది. వైస్-ఛాన్సలర్ల ఎంపికలో రాష్ట్ర గవర్నర్లకు అధిక అధికారాన్ని అందిస్తుంది. రాష్ట్రాల పాత్రను నామమాత్రం చేస్తున్నారు. నాన్ ఎకడమిక్ వ్యక్తులను నియమించనున్నారు. ఏంజెల్ లేదా వెంచర్ ఫండ్స్ పేరుతో వివిధ ప్రైవేట్ వ్యక్తులకు మార్గం సుగమం చేస్తుంది. ఉన్నత



విద్యా వ్యవస్థను మార్కెట్ సరుకుగా మారుస్తున్నారు. కార్పొరేట్ సంస్క ృతిని చొప్పిస్తున్నారు. విద్యారంగ సమస్యలపై పోరాటాలతో పాటు సేవా కార్యక్రమాల్లో ముందుండి పని చేస్తున్నది ఎస్ఎఫ్. కరోన విపత్తు సమయంలో ముందుండి సేవలందిచారు. మహనీయుల జయంతులు, వర్ధంతులు సందర్భంగా సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. విద్యార్థుల్లో పెరుగుతున్న డ్రగ్స్ వ్యతిరేకంగా విస్త ృత ప్రచారం చేస్తుంది. ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిన భాధ్యతను గుర్తుచేస్తున్నది. మోడల్ పరీక్షలు, కోచింగ్ సెంటర్లు, ఉచిత ట్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు సేవలను అందిస్తుంది ఎస్ఎఫ్ఐ. విద్యార్థులకు అండగా ఉంటున్న ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల నాయకులు అరవింద్, రామ్ , విజయ్ పాల్గొన్నారు.

## శారీరక మానసిక ఆరోగ్యానికి యోగ



ఆదోని పల్లె వెలుగు జూన్ 20 శారీరక మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందని విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పురుషోత్తం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యోగాంధ్రను స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్ శాఖ అధికార యంత్రాంగమంతా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యోగ మాస్టర్ వేణుగోపాల్ హాజరై ఆసనాలు వేయించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ ఉద్యోగులు పని భారంతో మానసిక ఒత్తిడికి గురికాకుండా యోగ ఎంతో దోహదపడుతుందని ప్రతి ఉద్యోగి తమ జీవన విధానంలో యోగాను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ లు లోకేష్, చెన్నయ్య, ఉలిగప్ప విద్యుత్ శాఖ యూనియన్ నాయకులు రిటైర్డ్ ఏఈ నాగభూషణం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష 19 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్.




పల్లె వెలుగు నంద్యాల. పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులు పసుపుల సాయికుమారి (రూ..51,692) , భూమా రామక ృషా?రెడ్డి (రూ .. 67,556) లకు లక్ష 19 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులు పసుపుల సాయికుమారి (రూ..51,692) , భూమా రామక ృషా?రెడ్డి (రూ .. 67,556) లకు లక్ష 19 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రూపంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొట్టాల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి , టిడిపి యువ నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా వల్ల ప్రయోజనాలు ఎన్నెన్నో!

బండి ఆత్మకూరు పల్లె వెలుగు : యోగా చాలా పురాతనమైన ఆధ్యాత్మిక మరియు శారీరక అభ్యాసం. ఇది సుమారు 5000 సంవత్సరాల క్రితం భారతదేశంలో ఉదవించింది యోగ పదం సంస్కృతంలోని "యూజ్ "నుండి వచ్చింది. యోగ యొక్క ప్రాచీన మూలాలు వేద గ్రంథంలోని మరియు సింధులోయ నాగరికతలో కనుగొనబడ్డాయి. 19వ శతాబ్దపు చివరలో మరియు 20 శతాబ్దపు ప్రారంభంలో స్వామి వివేకానంద యోగాను పాశ్చాత్య దేశాలకు పరిచయం చేశారు యోగా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉంది దీనిని ఆరోగ్యకరమైన జీవనం కోసం ఒక సాధనంగా వినియోగిస్తున్నారు. యోగ అనేది శారీరిక మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును మెరుగుపరచడానికి సహాయపడే ఒక పురాతన భారతీయ అభ్యాసం. ఇది అనే ఒక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండి వ్యక్తిగత అభివ ృద్ధికి దోహదపడుతుంది. యోగ ఆవశ్యత బలం భంగిమను మెరుగుపరుస్తుంది. మరియు కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. యోగా ఒత్తిడిని తగ్గించి వేస్తుంది. మనసును ప్రశాంతత పరుస్తుంది. ఏకాగ్రతను పెంచడంతోపాటు మానసిక స్పష్టతను కలిగిస్తుంది. యోగా మనసును మరియు శారీరానికి సంబంధం కలిగి ఉండటం ద్వారా వ్యక్తిగత వ ృద్ధికి తోడ్పడుతుంది. యోగ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. యోగ విద్యార్థుల ద ృష్టిని ఏకాగ్రతను పెంచుతుంది జ్ఞాపక శక్తిని మెరుగుపరుస్తుంది. యోగా జీవనశైలిని స్వీకరించడం ద్వారా పర్యావరణ స్ప ృహ పెరుగుతుంది. స్థిరత్వం తో పాటు శ్రద్ధ గల జీవనాన్ని ప్రోత్సహిస్తుంది యోగ అనేది ఒత్తిడికి ప్రసిద్ధి చెందిన విరుగుడు మరియు నిద్ర విధానాలను ప్రోత్సహిస్తుంది. కాలక్రమేణ యోగాను అభ్యసించేవారు తక్కువ వచ్చెడిస్తాయని ఆనందం మరియు శ్రేయస్సు యొక్క భావాలను పెంచుతారు. ఎందుకంటే యోగ భంగిమలు మరియు శ్వాసపై ద ృష్టి కేంద్రీక ృతం ధ్యానం ఒక రూపంగా పనిచేస్తుంది. ఇలా యోగా భ్యాసం చేయడం ద్వారా ఎన్నెన్నో ప్రయోజనాలను పొందే అవకాశం ఉంది.

ప్రజల ద ృష్టినియోగవైపు మళ్లించేందుకు జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిశ్చయించారు. ఈ మేరకు దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా అధికారులు ప్రజలకు నెల రోజులపాటు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. శనివారం నాడు జరిగే ప్రపంచ యోగా దినోత్సవం లో ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సి.బెళగల్ మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం

సి బెళగల్ పల్లెవెలుగు జూన్ 20 తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మరియు కేడిసిసి చైర్మన్ డి విషు?వర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశానుసారం సి.బెళగల్ మండల కేంద్రంలో స్థానిక బలిజ కమిటీ హాల్ నందు కార్యకర్తల సమావేశం నిర్వహించబడును. కావున బూత్ కన్వీనర్లు, క్లస్టర్ మరియు యూనిట్, గ్రామ కమిటీ అధ్యక్షులు సర్పంచులు మరియు ఎంపీటీసీ లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా మండల కన్వీనర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు



# రెవెన్యూ ఉద్యోగులు సేవా భావంతో పని చేయాలి





### ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలి
### రెవెన్యూ సర్వీస్ లో పని చేయడం గర్వించదగిన అనుభూతి
### ప్రజలకు సేవలందించడంలో రెవెన్యూ శాఖ ది కీలకమైన పాత్ర
### ఆంధ్ర ప్రదేశ్ లో రెవెన్యూ శాఖలో నూతన సంస్కరణలు
### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రెవెన్యూ ఉద్యోగులు సేవా భావంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో రెవెన్యూ డే సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సర్వీస్ అనగానే గర్వించదగిన అనుభూతి వస్తుందన్నారు... రెవెన్యూ శాఖలో ఏ స్థాయిలో ఉన్న ఉద్యోగి అయినా ఈ శాఖలో పని చేస్తున్నందుకు గర్వపడతారన్నారు.. రెవెన్యూ శాఖ అన్ని శాఖలకు తల్లి లాంటిదన్నారు.. రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన తర్వాతే మిగిలిన శాఖలు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు..ప్రజలకు సేవలందించడంలో రెవెన్యూ శాఖ ది కీలకమైన పాత్రని కలెక్టర్ పేర్కొన్నారు. లా అండ్ ఆర్డర్, విపత్తు నిర్వహణ, ఫైల్స్ నిర్వహణ తదితర పబ్లిక్ కి సంబంధించి ఏ సర్వీసు అయినా మొట్టమొదటిగా ఉండే శాఖ రెవెన్యూ శాఖ అన్నారు.. రెవెన్యూ శాఖలో కాలక్రమేణ అనేక మార్పులు, సంస్కరణలు వచ్చాయన్నారు..ఈ సంస్కరణల్లో తాను పాలుపంచుకున్నానని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.. కడప లో డిప్యూటీ కలెక్టర్ గా శిక్షణ లో ఉన్న సమయంలో 2007-08 లో ప్రజావాణి సాఫ్ట్వేర్ను రూపొందించి ప్రజల ఫిర్యాదుల పరిష్కారాలను ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు.. బ్యాంక్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అనుసంధానంతో లోన్ ఛార్జ్ క్రియేషన్ మాడ్యుల్ సాఫ్ట్వేర్ తెచ్చామన్నారు. ఈ యాప్ కి జాతీయ స్థాయిలో రెవెన్యూ డిపార్ట్మెంట్ కి అవార్డ్ వచ్చిందన్నారు...గుడివాడ ఆర్డీఓ గా పని చేస్తున్న సమయంలో ల్యాండ్ రికార్డ్ ల్లో ఆధార్ సీడింగ్ ప్రక్రియను రూపొందించామన్నారు..రెవెన్యూ శాఖకు సంబంధించిన 65 సర్వీస్ లను మీ సేవ కిందకు తెచ్చామన్నారు. ఈ క్రాప్ యాప్ ను కూడా 2014 సంవత్సరంలో చేశామని, ఇందు కోసం డేటా ఎంట్రీ చేసిన విఆర్ఓ లను కలెక్టర్ అభినందించారు.

ఈ క్రాప్ యాప్ ఇప్పటికి చాలా రాష్ట్రాలు తీసుకొని రావడానికి చాలా క ృషి చేస్తున్నాయన్నారు.. ఇక్కడ మాత్రం మనం 2014 సంవత్సరంలోనే ఈ క్రాప్ యాప్ ను తీసుకొని వచ్చామన్నారు.. కడప ఆర్డీఓ గా పని చేస్తున్న సమయంలో కొప్పర్తి లో 6 వేల ఎకరాలు భూసేకరణ, ఇళ్ళ నిర్మాణం కోసం 3 వేల ఎకరాలు, 14 రోడ్ విస్తరణ పనుల కోసం భూ సేకరణ యాప్ ను కూడా తయారు చేయడం జరిగిందన్నారు..ఇప్పటికీ కడపకు వెళితే రోడ్ల విస్తరణ చూసినప్పుడు తనకు ఎంతో సంత ృప్తి లభిస్తుందని కలెక్టర్ తెలిపారు..మనం చేసిన పనులను తర్వాతి కాలంలో అక్కడికి వెళ్లినపుడు వాటిని చూస్తే ఎంతో సంత ృప్తి లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పని భారం ఎంత ఉన్నప్పటికీ కూడా మన దగ్గరికి వచ్చిన ప్రజలతో మాత్రం చాలా మర్యాద పూర్వకంగా మాట్లాడాలని కలెక్టర్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు... సేవా భావంతో పని చేయాలని, అప్పుడే ప్రజల నుండి గౌరవం లభిస్తుందని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అతి ప్రాచీనమైన శాఖ అన్నారు.. దాదాపు అన్ని ప్రభుత్వ శాఖల విభాగాలు ఈ శాఖ నుండి ఉదవించినవే అని, ప్రజలతో మమేకమైనది రెవెన్యూ శాఖ అన్నారు.. అత్యధికంగా ప్రజలకు కావలసిన పనులు, వారి సమస్యల బాధ్యతలు మోయవలసిన శాఖ రెవెన్యూ శాఖ అన్నారు.. ఈ శాఖలో ప్రలోభాలు,వత్తిడి అధికంగా ఉంటాయని, వాటిని అధిగమించి పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం దాదాపు అన్ని పనులు యాప్ ల ద్వారా మరియు ఆన్లైన్ లో చేయవలసి ఉన్నాయని, ఎటువంటి తప్పులు లేకుండా చేయాలని కోరారు. నిబద్ధతతో , నిస్వార్థంగా ప్రజలకు సేవలు చేసే అవకాశం రెవెన్యూ శాఖకి ఉన్నందున ఉద్యోగస్తులందరూ ఆ విధంగా సేవలు చేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని జాయింట్ కలెక్టర్ రెవెన్యూ శాఖ ఉద్యోగులను కోరారు. ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో శ్రీరామదాసు ( కంచర్ల గోపన్న ) భద్రాచలం తహసీల్దారుగా బాధ్యతలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని రెవెన్యూ శాఖ సిబ్బంది పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం మనం చేస్తున్న అన్ని ఆన్లైన్ సేవలు దాదాపు మన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారి ఆధ్వర్యంలో అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అనంతరం విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు శ్రీమతి శశిదేవి, క్రిస్టఫర్, జయన్న, విజయుడు, హుస్సేన్, రమణ, ఆదినారాయణ, రామన్న, ఎల్ల రాముడు తదితరులను రెవెన్యూ సంఘం తరపున కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అంతకముందు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవనంలో రెవెన్యూ డే సందర్భంగా రెవిన్యూ ఉద్యోగుల రక్తదాన కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ లను అందచేశారు..సమావేశంలో హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, అజయ్ కుమార్ , కొండయ్య, నాగ ప్రసన్న, సునీతా బాయ్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ రాముడు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు,పాల్గొన్నారు.

## శ్రీశైల జలాశయానికి కొనసాగుతున్న వరద



పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్ శ్రీశైలం జలాశయంకి కొనసాగుతున్న వరద .ఎగువ పరివాహక ప్రాంతాలు అయినటువంటి జూరాల సుంకేసుల నుండి 2,215 క్యూసెక్కుల వరద నీరు.శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం వచ్చి చేరుతోంది.జలాశయానికి ప్రస్తుతం ఇన్ ఫ్లో 92,789 ఉండగా ఎడమ కుడి జల విద్యుత్ ఇంకా మొదలవ్వలేదు అయితే శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 849.50 అడుగులగా ఉంది అలానే జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 78.9240 టీఎంసీలుగా ఉంది.

## మేడిగడ్డ ఎఫెక్ట్... నీటిపారుదల శాఖ ఈఎన్సీ అనిల్ కుమార్‌పై బదిలీ వేటు

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ జి.అనిల్ కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనకు తదుపరి పోస్టింగ్ ఎక్కడా కేటాయించకుండా, తక్షణమే ప్రభుత్వానికి రిపోర్టు చేయాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆకస్మిక బదిలీ వెనుక మేడిగడ్డ ఆనకట్ట గ్రౌటింగ్‌కు సంబంధించిన వివాదమే ప్రధాన కారణంగా తెలుస్తోంది.

# టిడిపి కూటమి సంవత్సర పాలనలో జిల్లా వరికింది శూన్యం.




## సిపిఎం ఘాటు విమర్శ

**పెండింగ్ ప్రాజెక్టులకు రూ.10 వేల కోట్లు కేటాయించాలి**

**- హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం**

**- ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలి**

**- స్మార్ట్ మీటర్లపై ప్రభుత్వ వైఖరేంటి?**

**- కూటమి, వైసిపి తోడుదొంగలు**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్**

**- దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన పుస్తకం ఆవిష్కరణ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు రూ.10 వేల కోట్లు కేటాయించి తక్షణమే పూర్తి చేసి సాగు, తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. శుక్రవారం కర్నూలు సుందరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావడం కోసం ఆదాయంతో నిమిత్తం లేకుండా కేవలం ప్రజలను మభ్యపెట్టడం కోసం 143 వాగ్దానాలు చేశారన్నారు. ఎంత మంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద రూ.15వేలు ఇస్తామని చెప్పారని, సగం మందికి ఇంకా రాలేదని, వచ్చిన వారికి కూడా రూ.13వేలే ఇచ్చారని తెలిపారు. ఆ పథకం కోసం 15వ ఆర్థిక సంఘం నిధులను వాడారని, పంచాయతీలకు నిధులు లేకుండా చేశారని అన్నారు. కేంద్రం ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి ఒక్క రుపాయి కూడా ఇవ్వలేదని, ఏదైనా ఇచ్చినట్లు టిడిపి నాయకులు చూపిస్తే తమ ప్రకటనను వెనక్కి తీసుకుంటామని చెప్పారు. జిల్లాలోని ప్రాజెక్టులకు ఒక్క రుపాయి కూడా కేటాయించలేదని, వేదవతి, గుండ్రేవుల వంటి వాటి ప్రస్తావన లేదని, హంద్రీనీవా నత్తనడకన సాగుతోందని తెలిపారు. జిల్లా ప్రాజెక్టులను పట్టించుకోకుండా బనకచర్లతో రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని అంటున్నారన్నారు. గతంలో పట్టిసీమతో రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని చెప్పారని, ఒక్క ఎకరాకైనా నీళ్లు అందాయా అని ప్రశ్నించారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే సస్యశ్యామలం అవుతుందని, అందుకు రూ.80వేల కోట్లు అవసరం లేదని, రూ.10వేల కోట్లు ఇస్తే చాలని చెప్పారు. బనకచర్లతో వచ్చే నీళ్లు జిల్లా ప్రాజెక్టుల నుంచే తీసుకోవచ్చని విశ్రాంత ఇంజనీర్ సుబ్బరాయుడు చెబుతున్నారన్నారు. పోలవరమే పూర్తి కాకుండా బనకచర్ల ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రజల ఆలోచనను మళ్లించడానికి తప్ప మరొకటి కాదన్నారు. పొగాకు కొనని పరిస్థితి ఉందని, టిడిపి నాయకులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ఏ సమస్యా పరిష్కారం కావడం లేదన్నారు. అధికారంలోకి రాకముందు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చారని, ఇప్పుడు బలవంతంగా పెట్టిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల ప్రభుత్వ వైఖరి ఏంటని ప్రశ్నించారు. ప్రజలపై భారాలు వేయడం తప్ప మేలు జరిగిందేమీ లేదన్నారు. గతంలోని వైసిపి, ప్రస్తుత కూటమి తోడుదొంగలని ఎద్దేవా చేశారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు రూ.10 వేల కోట్లు కేటాయించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. 8 నెలలుగా ఉపాధి హామీ బిల్లులు రావడం లేదని, జిల్లాలో రూ.100 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిఎస్సీలో సగం పోస్టులు కోత పెట్టారన్నారు. సంవత్సరంలోనే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, అది రాకుండా ఉండాలంటే ప్రజలకు మేలు చేయాలని లేకుంటే జగన్‌కు పట్టిన గతే చంద్రబాబుకూ పడుతుందని చెప్పారు. ప్రజలపై భారాలు వేయకుండా చూసుకోవాలని, జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల మాట్లాడుతూ వైసిపిపై నాలుగేళ్లకు వ్యతిరేకత వస్తే కూటమిపై ఏడాదికే వచ్చిందన్నారు. మహిళలకు చెప్పిన నెలకు రూ.1500, ఉచిత బస్సు ఇంకా అమలు కావడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో వైన్ షాపులు బార్లలా మారిపోయాయని, బెల్టు షాపులు పెరిగిపోయాయని, ఆ ప్రాంతాల్లో మహిళలు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మద్యం డబ్బులతో ప్రభుత్వాన్ని నడపాలనుకోవడం మంచిది కాదన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, మహిళలపై హింసను అరికట్టాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్ రాధాకృష?, కెవి నారాయణ, టి.రాముడు, ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. రక్షణ పొందండి..

**ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.**



మహానంది, పల్లె వెలుగు హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా రక్షణ పొందండి అని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని నంద్యాల -గిద్దలూరు జాతీయ రహదారి బోయలకుంట్ల మెట్ట అర్చి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరైన ధ్రువపత్రాలు,హెల్మెట్ లేని వాహనదారులకు ఫైన్లు విధించడం జరిగిందన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది, సలాం, మురళి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలి

**ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ (పి ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్**




కడప ఇన్చార్జ్ పల్లె వెలుగు జూన్ 20 కడప నగరంలోని ప్రకాష్ నగర్ నందు గల ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫీస్ నందు పాత్రికేయుల సమావేశంలో సమావేశంలో ఈ సందర్భంగా ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులపై బుక్స్ ,నోట్ బుక్స్ కొనుగోలుకు బలవంతంగా ఒత్తిడి చేయడం జరుగుతుంది. ఎమ్మార్పీ రేటు కంటే అధిక ధరలకు పుస్తకాలు స్టేషనరీ లో విక్రయించడం జరుగుతుంది. ప్రభుత్వ గుర్తింపు ఎన్ఓసి లేకుండా పాఠశాలను నడపడం జరుగుతుంది. ఆర్టిఇ చట్టాన్ని పటిష్టంగా పాటించకపోవడం 25% శాతం ఉచిత సీట్లు కేటాయించాలి. ఫీజు నిర్మాణంలో పారదర్శకత లేకుండా విచ్చలవిడిగా వసూలు చేయడానికి ఆపాలి,నిబంధనలు పాటించని పాఠశాలపై గుర్తింపు రద్దు చేయాలి. ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాధికారులు విఫలమయ్యారని ఈ సందర్భంగా వారు అఅన్నారు. విద్యాధికారులు యజమాన్యాలు ఇచ్చే మాముళ్ళకు అలవాటు పడి వాటిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మే కాకుండా వారికి వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యాధికారులపై వారి విధుల పట్ల విచారణ జరపడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శ్రీ చైతన్య నారాయణ విద్యా సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాలలో కూడా వెలుస్తున్నాయంటే విద్యాధికారులు ఏ స్థాయిలో వారికి వత్తాసు పలుకుతున్నారు అర్థం చేసుకోవచ్చన్నారు తక్షణమే శ్రీ చైతన్య ,నారాయణ , కేశవరెడ్డి ,భాష్యం, ఎడిఫై వంటి విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం కోసం డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలో ప్రైవేటు టీచర్లకు ఈఎస్ఐ పిఎఫ్ వంటివేవి అమలు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశోక్, కుమార్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

# బుక్కాపురంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో ముందస్తుగా వరి నాట్లు వేసుకోవాలని, తద్వారా రబీలో వేసే వరి మార్చి ఆఖరి లోపల కోత పూర్తి కావడానికి అవకాశం ఉంటుందన్నారు. మార్చి నెలాఖరులోగా రబీ వరి పంట పూర్తి అయ్యేటట్లు రైతులు ప్రణాళిక చేసుకోవాలన్నారు.మార్చి నెలాఖరు లోపల వరి పంట పూర్తి అయితే ఏప్రిల్ మాసంలో సహజంగా వచ్చే అకాల వర్షాలు, గాలుల బెడద నుండి పంటను కాపాడుకోవచ్చని రైతులకు తెలిపారు. అరటి సాగు చేస్తున్న ప్రతి రైతు ఎకరాకు రూ.2,750 రూపాయలు ప్రీమియం చెల్లించి, పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత భీమా పథకం కింద బీమా చేసుకోవాలన్నారు. జూలై 1వ తేదీ నుండి కామన్ సర్వీస్ సెంటర్ లో ప్రీమియం చెల్లించి, బీమా చేసుకోవచ్చన్నారు. అరటి పంటకు బీమా చేయడానికి ఆఖరి తేదీ జూలై 15 గా నిర?యించడం జరిగిందని తెలిపారు. కౌలుకు తీసుకున్న ప్రతి రైతు కౌలు రైతు కార్డులు తీసుకోవాలని, కౌలు కార్డు ప్రయోజనాలు, పంటలో ముడి జింకు ప్రాముఖ్యతను గురించి తెలపడం జరిగిందన్నారు. ప్రతి మూడు సీజన్లకు ఒకసారి ఎకరాకు 20 కిలోల ముడి జింకు వరి పంటలో ఖచ్చితముగ వేసుకోవాలని, ముడి జింకును భాస్వరం ఎరువులతో కలిపి వాడరాదన్నారు. వరిలో పై పాటుగా కాంప్లెక్స్ ఎరువులు వాడరాదని తెలిపారు.వరి పంటలో గంధకము కలిగి ఉన్న ఎరువులను అధికముగా వాడరాదన్నారు. దుక్కిలో భాస్వరం,పొటాష్ ఎరువులు ఖచ్చితముగా వాడాలన్నారు. రైతులకు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడితే వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకోవచ్చునని అన్నారు. అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ సునీల్ మాట్లాడుతూ.. పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత భీమా పథకంలోని బీమా చేయబడు అంశాలు, బీమా వర్తింపు సమయం గురించి రైతులకు తెలిపారు. బ్యాంకు పాసుబుక్ జిరాక్స్, పొలం పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, పంట వేసినట్లు ధ్రువీకరణ పత్రంతో కామన్ సర్వీస్ సెంటర్ లో గానీ లేదా భీమా కంపెనీ ద్వారా నియమింపబడిన మధ్యవర్తులును సంప్రదించి ప్రీమియం చెల్లించి, అరటి పంటకు బీమా చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరెడ్డి, ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా కోఆర్డినేటర్ సునీల్ , ఫీల్డ్ కోఆర్డినేటర్ శశిధర్, విహెచ్ఏ మౌనిక,రైతులు పాల్గొన్నారు.

# :నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.

రుద్రవరం. పల్లె వెలుగు : నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండల గ్రామ ప్రజలకు మరియు ఆల్ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు తెలియజేయడం ఏమనగా రేపు 21-06-2025 వ తేదిన మూడవ శనివారం కనుక సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కలదు కావున ఉదయం 09-00 గంటల నుండి సాయంత్రం 05-00 గంటల వరకు సప్లై ఉండదు కావున ప్రజలు సహకరించ వలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది టైం 02-00 టు 09-00 :- 07-00 గంటలు మిగిలిన రెండు గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత సప్లై ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# నంద్యాలలో ఘనంగా నారా భువనేశ్వరి గారి జన్మదిన వేడుకలు.




పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నంద్యాల తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు విజయ గౌరీ , కౌన్సిలర్లు జైనాబి , శ్రీదేవి మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవలు అందిస్తూ, వేలాది పేదకుటుంబాల జీవితాలలో వెలుగులునింపుతున్న స్వర్గీయ నందమూరి తారకరామారావు కుమార్తె, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మానేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ వైస్ చైర్ పర్సన్ %డ% ఎండి, మహిళలకు మార్గదర్శికురాలు, నారా భువనమ్మ కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . అలాగే వారు నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు సంపూర? ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనసూర్తిగా కోరుకున్నట్లు వాళ్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు పద్మావతి , పావని , నాగరత్నమ్మ , జోష్నా , జనసేన జయంతి , భారతి తదితరులు పాల్గొన్నారు.

# రస్తా విషయంలో ఘర్షణ మహిళకు తీవ్ర గాయాలు.

రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని మందలూరు గ్రామంలో రస్తా విషయంలో ఘర్షణ పడగా మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు కళావతమ్మ అనే మహిళను అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి, జస్వంత్ రెడ్డి లు తమ పొలంలో రాస్తా లేదని మీరు ఎందుకు వెళ్తున్నారని అడ్డగించారన్నారు. కళావతమ్మ తమపొలంలో పంటకు క్రిమిసంహారక మందులు చల్లించి ఇంటికి వచ్చిన తర్వాత ఆమెపై దాడి చేసి కొట్టారన్నారు. దీంతో ఆమెకు తలకు గాయాలు అయ్యాయన్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ట్రాఫిక్ నియమా నిబంధనలు పాటించండి.. కొలిమిగుండ్ల సీఐ



కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్ )ప్రతినిధి :- కొలిమిగుండ్ల మండలంలో ఏఐటియుసి మండల సెక్రెటరీ వడ్డే మహేష్, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ ఏ ఐ టి యు సి ఆటో యూనియన్ లీడర్లకు,కార్మికులకు అందరికీ సూచనలు చేస్తూ ట్రాఫిక్ నిబంధన పాటిస్తూ, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి,డ్రంక్ అండ్ డ్రైవింగ్ చేయకుండా ఆటోలోనూ ప్రయాణికులను ఎక్కించుకొని వారి గమ్యస్థానాలకు చేర్చాలని తొందరపాటుతనంతో అత్యాల పాడవద్దు అని హెచ్చరించారు. ఆటో కార్మికులందరికీ యూనియన్ స్టిక్కర్ కార్డులు అందజేస్తూ ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బోయ సూర్యనారాయణ,ఏఐటియూసీ కొలిమిగుండ్ల మండల సెక్రటరీ వడ్డే మహేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు, చంటి, సెక్రటరీ కంబగిరి, శ్రీరంగ, రాజు, నాగరాజు, నాగేంద్ర, లక్ష్మీనారాయణ, కిషోర్ ,సుదర్శన్ గుర్రప్ప దేవా రామయ్య ,హుసనాబస్ ,మొదలగు ఆటో డ్రైవర్ల అందరూ పాల్గొన్నారు.



# టిడిపి గ్రామ కమిటీ ఎన్నిక





**ఎమ్మిగనూరు, రూరల్ జూన్ 20 (పల్లె వెలుగు)** కుర్ని కళ్యాణ మండపం జూన్ 20వ తేదీన శుక్రవారం ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎమ్మిగనూరు శాసనసభలు డాక్టర్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి గారి సమక్షంలో ఎమ్మిగనూరు మండలం కందనాతి పంచాయితీ వెంకటగిరి గ్రామం కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది వెంకటగిరి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా బోయ వీరప్ప నాయుడు ఉపాధ్యక్షుడు గా గొల్ల సేకన్న ప్రధాన కార్యదర్శి పద్మశాల రవికుమార్. బీసీ సెల్ అధ్యక్షుడిగా కోట నరసింహ యాదవ్ ఉపాధ్యక్షుడిగా బోయ ఈశ్వర్ తెలుగు యువత అధ్యక్షుడిగా బోయ రామానాయుడు ప్రధాన కార్యదర్శి బోయ నాగరాజు గ్రామ వార్డ్ ఆర్గనైజర్ గా బోయ గంగాధర్ గొల్ల బత్తిన బాలక ృష? వడ్డీ వీరేష్ గొల్ల శ్రీనివాసులు గ్రామ వార్డు కార్యదర్శి బోయ శివరాముడు బుడ్డారెడ్డి కోట నరసింహులు బోయ సురేంద్ర రైతు విభాగ అధ్యక్షుడిగా బొంటు వీరాంజనేయులు ప్రధాన కార్యదర్శి గొల్ల వెంకటేశులు బోయ రంగన్న ఐ టీడీపీ అధ్యక్షుడిగా బొంటు బోయ వీరాంజనేయులు ఐ టీడీపి ప్రధాన కార్యదర్శి గొల్ల కోట తేజ వెంకటగిరి తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలుగా గొల్ల కోట అన్నపూర?మ్మ ప్రధాన కార్యదర్శి బోయ మహాలక్ష్మి ఎన్నుకున్నారు

## సమస్యల సత్వర పరిష్కారానికి ఏమ్మెల్యే ఆదేశాలు:



**యెమ్మిగనూరు,ప్రతినిధి. జూన్-20(పల్లె వెలుగు).** ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నియోజకవర్గం లోని యెమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, మూడు మండలాల భూసమస్యలు, సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు, రోడ్లు, రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, పట్టాలు మరియు ఇండ్లు, విద్యుత్ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఈ సందరరేగా ఎమ్మెల్యే గారు అధికారులను ఆదేశించారు.

## ఏపీ ఎస్ప డీసీల్ ఎస్ ఈ రమణ. దండపాణి కుమార్



**పొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 20** ఏపీ ఏస్పడీసీల్ . ఎస్ఈ రమణ దండ పాణి కుమార్. ముఖ్య అతిది గా స్థానిక కొర్రపాడు రోడ్డు కొత్త వివేకానంద క్లాత్ మార్కెట్ నందు నా 38 స్వశత్తి యానర్జీ వారు సబు బ్రాంచి ప్రొద్దుటూరు లో ఆఫీస్ ఓపినింగ్ చేసినారు ప్రతి గ్రామం లో ప్రతి ఇంటికి రూఫ్టప్ సోలార్ కనెక్షన్ చేయాలి అని భవ్యతరాలకు ప్రక ృతి పర్యావరణ కాపాడాలి బాధ్యతలు ప్రజలు అందరు కూడా సహాయపడాలి వివరించారు ముక్కము పేద నీరు పేద వాళ్ళు కేయూ బ్యాంకు లోను పేసిలిట్ కూడా అందుబాటులో ఉంట్టుంది. ప్రతి కస్టమర్ కావలిసిన పేపర్ వర్క్ అంత కూడా మా కంపిని కస్టమర్ కు ఇంటి పైన సోలార్ ఇన్స్టాల్ చేసివరకు కూడామేము దగ్గర ఉండి సర్వీసింగ్ చేస్తాము అని భానుమతి. బ్రామ్మాహ్ వివరించారు



## నాలుగు గడ్డివాములు దగం



**సి బెళగల్ పల్లెవెలుగు జూన్ 20** ముడుమాల గ్రామంలో శుక్రవారం నాలుగు గడ్డివాములు దగ్నం అయ్యాయి వివరాలు సి బెలగల్ మండలంలోని ముడుమల గ్రామానికి చెందిన కురువ పెద్ద సుంకన్న నడిపి సుంకన్నలకు చెందిన గడ్డివాములను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు గడ్డివాములు అంటుకున్న విషయం గమనించిన స్థానికులు ఆర్పే ప్రయత్నం చేశారు కానీ అప్పటికే గడ్డివాములు పూర్తిగా కాలిపోయాయి కాలిపోయిన గడ్డివాములను చూస్తూ రైతులు కన్నీటి పర్యంతమయ్యారు గడ్డివాముల విలువ దాదాపు మూడు లక్షలు వరకు ఉంటుందని రైతులు తెలిపారు రైతులు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు తమ గడ్డివాములకు నిప్పు అంటించారని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వము తమను ఆదుకోవాలని కోరారు గడ్డివాములు అంటుకున్న విషయం తెలుసుకున్న సి బెలగల్ పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేశారు

## ఉత్తమ ఉపాధ్యా అవార్డు గ్రహీత డాక్టర్ ఫరీదా..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ (బయోకెమిస్ట్రీ)గా పనిచేస్తున్న డాక్టర్ జీ. ఫరీదాకు ఉత్తమ ఉపాధ్యాయురాలుతో పాటు గోల్డ్ మెడల్ దక్కిందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. జయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. ఈనెల 12వ తేదీన గుంటూరులో జరిగిన ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఫౌండేషన్ డేను పురస్కరించుకొని, ఈ అవార్డు దక్కినట్లుగా తెలిపారు. ఈ అవార్డును రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు చేత అందుకున్నారన్నారు. అవార్డు అందుకున్నందుకు కళాశాల యాజమాన్యంతోపాటు, విద్యార్థులు అభినందనలు తెలుపుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్లో మరిన్ని అత్యుత్తమ స్థాయికి చేరుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.




## నిరుద్యోగ యువత కోసం 'యువత పోరు' పోస్టర్ ఆవిష్కరణ,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 20** నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్లేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం పిలుపుమేరకు జూన్ 23న కలెక్టర్ కార్యాలయాల ఎదుట చేపట్టనున్న 'యువత పోరు' కార్యక్రమానికి మద్దతుగా కర్నూలు జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు యస్.వి మోహన్ రెడ్డి ,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డచే కర్నూలు జిల్లాలోని నియోజకవర్గ అధ్యక్షులతో కలసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ,రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ అదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు డి నజీర్ అహమ్మద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**డి.నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ** 2024లో 1.15 లక్షల ఉద్యోగాల భర్తీ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికీ ఒక్క నియామక ప్రక్రియ పూర్తిచేయలేదు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగకపోవడం, డీఎస్సీ లోపభూయిష్టంగా ఉండటం నిరుద్యోగులకు నిరాశ కలిగిస్తోంది. గ్రామ సచివాలయ ఉద్యోగుల తొలగింపులు అన్యాయంగా జరిగాయి. ఎన్నికల సమయంలో కూటమి టీడీపీ నేతలు3000 చొప్పున నిరుద్యోగ భ ృతి ఇస్తామని చెప్పి ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం గడిచిపోయిన నిరుద్యోగ భ ృతి ఇవ్వకుండా మోసం చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బడ్జెట్ తగ్గింది %-- ?%2,600 కోట్లు మాత్రమే కేటాయింపు. డీఎస్సీ 2024లో 16,347 పోస్టులు ఉన్నా, 2011 జూన్ 29 తర్వాత డిగ్రీ చేసిన అభ్యర్థులకు అవకాశం ఇవ్వకపోవడం అన్యాయం.

1. సచివాలయ ఉద్యోగుల తొలగింపుల ఉపసంహరణ 2. గ్రూప్-1 సహా నియామక ప్రక్రియల ప్రారంభం 3. నిరుద్యోగ భృతి పునరుద్ధరణ 4. ఫీజు రీయింబర్స్మెంట్కు పూర్తి నిధుల విడుదల "జూన్ 23న యువతే మాట్లాడుతుంది %--% విద్యార్థులు, నిరుద్యోగులు ముందుంటారు. ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం" అని యువజన విభాగం నాయకులు స్పష్టం చేశారు.




## రవాణా శాఖ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి





**పొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 20** ప్రొద్దుటూరు రవాణా శాఖ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అధికారులు ఏమన్నా డబ్బులు డిమాండ్ చేస్తున్నార అని రవాణా శాఖ కార్యాలయానికి పని మీద విచ్చేసే ప్రజలను అడిగి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి రవాణా శాఖ కార్యాలయానికి పని మీద విచ్చేసే ప్రజల దగ్గర నుంచి డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించడం జరిగింది.

## డీఎస్సీ అభ్యర్థులకు బుట్టా ఫౌండేషన్ భోజన సదుపాయం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 20** ఎమ్మిగనూరు, పట్టణంలో డీఎస్సీ కోచింగ్ అభ్యర్థుల కోసం బుట్టా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమం శుక్రవారం 13వ రోజుకు చేరింది. నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు, ఎమ్మిగనూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రతిరోజూ భోజనం అందిస్తున్నారు. ఈరోజు కార్యక్రమంలో 15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.యండి. షరీఫ్, జిల్లా సోషల్ మీడియా సభ్యులు కె. రవికుమార్, కదిరికోట రాజు, జశ్వంత్ పాల్గొని అభ్యర్థులకు స్వయంగా వడ్డించారు. బుట్టా ఫౌండేషన్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయం అని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల విజయం కోసం జరుగుతున్న ఈ ప్రయత్నానికి అభ్యర్థుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్, రవి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు



## జనసేన పార్టీ నేత రాంబాబును పరామర్శించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కర్నూలు జిల్లా కోడుమూరు జనసేన పార్టీ ఇంచార్జ్ రాంబాబును ఎంపీ బస్తిపాటి నాగరాజు పరామర్శించారు..నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాంబాబును కలిసి ఆరోగ్య సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.. అనంతరం కుటుంబ సభ్యులు , వైద్యులతో మాట్లాడారు.. ఈ సందర్భంగా ఎం.పి రాంబాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్నూలు ఇంచార్జి అర్షద్ తదితరులు పాల్గొన్నారు..

## జమ్మలమడుగు ఆర్. డి. ఓ. కార్యాలయ సిబ్బంది రవికి ప్రశంస పత్రం




**జమ్మలమడుగు పల్లె వెలుగు జూన్ 20** జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది గా పనిచేస్తున్న జె రవి కి ఆర్డీవో ఆదిమూలపు సాయి శ్రీ శుక్రవారం ప్రశంస పత్రాన్ని అందజేశారు. జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉత్తమ సేవలందించిన సిబ్బందిని గుర్తించి పలువురికి ఆర్డీవో సాయి శ్రీ ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది.

## ఎయిరిండియా బుకింగ్స్పై అహ్మదాబాద్ విమాన ప్రమాదం దెబ్బ

అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదం ఎయిరిండియా సంస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ దురెటన అనంతరం విమాన సర్వీసులకు సంబంధించిన బుకింగ్లు గణనీయంగా పడిపోయాయని, టికెట్ల ధరలు కూడా తగ్గుముఖం పట్టాయని పర్యాటక రంగ నిపుణులు వెల్లడిస్తున్నారు. అయితే, ఈ పరిణామాలపై ఎయిరిండియా యాజమాన్యం ఇంకా అధికారికంగా స్పందించలేదు.

# కోటి రూపాయలు తీసుకొని అమ్ముడుపోయానంటున్న ఏనుగుబాల పంచాయతీ సెక్రెటరీ డి మహేంద్ర







## మీరు ఎంతైనా గోల చేయండి ప్రజల సమస్యలు పట్టించుకోను అధికారుల సమస్యలు పట్టించుకుంటాను అధికారులు మీరు చెప్పండి అంటున్న ఈ ఓ ఆర్‌డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 20 ఎమ్మిగనూరు మండలం ఏనుగుబాల గ్రామం ఎస్సీ కాలనీలో మాదిగ రాజు ఇంటిదగ్గర కాలువ సమస్య పరిష్కరించాలంటూ గత 3నెలల నుంచి జిల్లాలో ఉన్న అందరి అధికారులకు అర్జీలు ఇవ్వడం జరిగింది కానీ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోలేదు ఈరోజు సాయంత్రం ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఉన్న పంచాయతీ సెక్రెటరీ మహేంద్రను కలవడం జరిగింది మహేంద్ర నేను ఆపోజిట్ వారి దగ్గర కోటి రూపాయలు తీసుకొని అమ్ముడుపోయాను అంటూ తాను మాకు చెప్పడం జరిగింది సరే మీరు అధికారులు ఎవరికి పనిచేస్తారు దేనికి పనిచేస్తారు అంటూ మేము అడగడం జరిగింది వెంటనే ఈ విషయంపై మాట్లాడడానికి ఈవో ఆర్ డి దగ్గరకు పోవడం జరిగింది ఈవోఆర్డి గారి దగ్గరకు మాట్లాడానికి పోయిన వెంటనే నేను మీతో మాట్లాడను మీ సమస్య పట్టించుకోను మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి నేను అధికారులతోనే మాట్లాడతాను అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడడం జరిగింది అనంతరం ఏపీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో పదిమందితో ఇవ్వు ఆర్డి ఆఫీసు ముందు ఒక గంట పాటు నిర్లక్ష్యం చేస్తున్న అధికారులను ప్రజల సమస్యలను పట్టించుకోని అధికారులను సస్పెండ్ చేయాలి అంటూ ధర్నా చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పట్టించుకోని అధికారులను ఏ అధికారి అయిన ఉద్యోగానికి రాజీనామా చేయాలి లేనియెడల ప్రజల సమస్యలను పట్టించుకోని అధికారులను సస్పెండ్ చేయించే బాధ్యత ఏపీ ఎమ్మార్పీఎస్ తీసుకుంటుంది అంటూ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి మద్రి జయరాజు మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు తాలూకా ఉపాధ్యక్షుడు మద్రి సురేష్ ఎమ్మిగనూరు మండల కార్యదర్శి ఆరెకంటి రాజు, పురుషోత్తం బజారి తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ పార్టీ సంస్థాగత కమిటీల నియామకం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి




ఎమ్మిగనూరు పల్లె తెలుగు జూన్ 20 ఎమ్మిగనూరు మండలంలోని దేవిబెట్ట, కోటెకల్లు, బనవాసి ఫారం, పరమందొడ్డి, వెంకటగిరి, ఎస్ నాగలాపురం, మసీదుపురం, దైవందిన్నే, టి ఎస్ కులూరు, మాసుమందొడ్డి గ్రామాల కమిటీలు ఏర్పాటు చేసి అధ్యక్షులను, సభ్యులను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు జిల్లెల శ్రీరాములు , నంద్యాల సీడ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఎ.వి. సుబ్బారెడ్డి , నందికొట్కూరు ఏఎంసీ ఛైర్మన్ వి. ప్రసాద్ రెడ్డి , కర్నూలు క్లస్టర్ ఇంఛార్జ్ పుల్లయ్య జరుగుల మరియు ఆదోని క్లస్టర్ ఇంఛార్జ్ ఎం. లక్ష్మీనారాయణ , గూడూరు క్లస్టర్ ఇంఛార్జ్ లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి , కర్నూల్ టౌన్ పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.



## కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల కట్టడి చేయడంలో విఫలమైన విద్యాశాఖధికారులు పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న

అన్నమయ్య జిల్లా పల్లె వెలుగు పత్రిక జూన్ 20 అన్నమయ్య జిల్లాలో రాయచోటి, మదనపల్లి,పీలేరు,రైల్వేకోడూరు రాజంపేట, ప్రాంతాల్లో ఉన్న కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలు విద్యార్థులకు కనీస సౌకర్యాలు మైదానం కల్పించకుండా లక్షలాది రూపాయలు విద్యార్థుల వారి తల్లిదండ్రుల నుండి పాఠశాల విద్య హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా అర్హత పరీక్ష పేరుతో నిర్వహిస్తూ పాఠ్యపుస్తకాలు పేరుతో దోపిడీకి గురిచేస్తూ మోసం చేస్తున్నారని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మండిపడ్డారు. శుక్రవారం రాయచోటి పట్టణంలో మాసాపేట ప్రాంతంలో పిడియస్ యు ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిబిఎస్ఈ, ప్రైమరీ పాఠశాలలు మరియు నవోదయ సైనిక పాఠశాలలు అనుమతి లేకపోయినా, గుర్తింపు లేకుండా పలు పాఠశాలలు కొనసాగుతున్నాయని, సొంతంగా ప్రవేట్ వసతి గృహాలు ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తూ రూపాయలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిరక్షించాల్సిన పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి, డీఈఓ,డిప్యూటీ డిఈఓలు పూర్తిగా విఫలమయ్యారని వారు ఆరోపించారు.ఇప్పటికైనా ఇండియన్ సేక అధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు అన్నమయ్య జిల్లా నాయకులు రవీంద్ర,మహేష్, కార్తీక్, మనోహర్ రెడ్డి, శ్రీనివాసులు,ఖాజా, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్ డీజిల్ కొరకు బిక్షాటన చేసిన నాయకులు



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 20(పల్లె వెలుగు దిన పత్రిక) కల్వకుర్తి నియోజకవర్గం తల కొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామం లో గ్రామ పంచాయతీ చెత్త సేకరణకు బిక్షాటన చేసిన నాయకులు ఈరోజు గట్టుఇప్పల పల్లి గ్రామంలో గతకొన్ని రోజులుగా గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త సేకరణ ఆపేయడం జరిగింది, దీనిపై నాయకులు గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా వారు చెత్త సేకరణకు ట్రాక్టర్ లో పోయడానికి డబ్బులు లేవని అందువల్ల ట్రాక్టర్ తాళం చెవి తలకొండపల్లి మండల %వీణా% గారికి ఇచ్చామని తెలియజేసారు, దీనిపై గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులంతా కలిసి కిరాణా షాపులు మరియు కొంతమంది పెద్దల వద్ద బిక్షాటన చేసి 11350(పదకొండు వేల మూడువందల యాభై) రూపాయలను సేకరించి గ్రామ కారోబార్ నరేష్ గారికి అందించి రేపటి నుండి మళ్లీ యదా విదిగా చెత్త సేకరణ చేయాలని కోరడం జరిగింది, అలాగే గ్రామ కార్యదర్శి గారికి, తలకొండపల్లి మండల %వీణా% గారితో కూడా మాట్లాడి సమస్య పరిష్కరించమనికోరడం జరిగింది, దీనిపై బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బీ ఆర్ ఎస్ అధినేత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గ్రామ పంచాయతీ లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తడి చెత్త %డ% పోడిచెత్త సేకరణకు వేర్వేరు గా డబ్బాలు ఇంటింటికి అందజేయడం జరిగింది, అలాగే ప్రతి గ్రామ పంచాయతీకి నూతనంగా ట్రాక్టర్ ను ఇప్పించి, సేకరించిన తడి పోడి చెత్తను వేర్వేరు గా చేసి వాటికి గ్రామం లోని కంపోస్టు యార్డు లో పోయడం జరిగేది దానివలన గ్రామంలో ఈగలు దోమల నివారణ జరిగేది, కాని ప్రస్తుత ప్రభుత్వం డిజిల్ కు డబ్బులు ఇవ్వకపోవడం వల్ల చెత్త సేకరణ ఆగిపోయి వర్షాకాల ప్రభావం వల్ల ఈగలు దోమల బెడద ఎక్కువైందని, చెత్త వర్షానికి తడిసి గ్రామంలో మురుగు వాసన వస్తుందని నాయకులు ఆరోపించారు, ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేకపోతే గ్రామస్థులతో కలిసి తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని నాయకులు హెచ్చరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు శరత్ చంద్ర శర్మ, మండల క ృష?య్య, అశోక్ గౌడ్, జైపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,ఏదుల శరత్ చంద్ర, బోల్లి క ృష?య్య,బొంబాయి రాజు, ఏదుల విజేందర్,నర్సింహా,జీవా కొండల్,ఆంజనేయులు,యాదయ్య పాల్గొన్నారు



## ఏపీ ఎడ్ సెట్ ఫలితాలు విడుదల... ఏకంగా 99 శాతం ఉత్తీర్ణత నమోదు

ఆంధ్రప్రదేశ్‌లో బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎడ్‌సెట్) 2025 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ పరీక్షకు హాజరైన అభ్యర్థుల్లో ఏకంగా 99.42 శాతం మంది ఉత్తీర?త సాధించడం విశేషం. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను ప్రకటించి, అర్హత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఏపీ ఎడ్‌సెట్ 2025 పరీక్షను ఐదు ప్రధాన సబ్జెక్టులైన మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్సెస్, సోషల్ స్టడీస్, బయోలాజికల్ సైన్స్, మరియు ఇంగ్లీష్ విభాగాల్లో నిర్వహించారు. అన్ని విభాగాల్లోనూ కలిపి అభ్యర్థులు అదుతేమైన ప్రతిభ కనబరిచారు. ఈ ఏడాది ఎడ్‌సెట్ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17,795 మంది అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో పరీక్షకు హాజరైన వారి నుంచి 14,527 మంది అభ్యర్థులు విజయవంతంగా అర్హత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. ఇది మొత్తం ఉత్తీర?త శాతం 99.42గా నమోదైందని స్పష్టం చేస్తుంది.

## వేమవరం వైద్యనాథ్ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ జి ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 20 ప్రొద్దుటూరు నియోజకవర్గం డా॑వేమవరం వైద్యనాథ్ ( మెడికల్ ఆఫీసర్ )గారి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు లిడా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి లి మేరువా మూర్తి, వెలవలి నవీన్ కుమార్ రెడ్డి,కాకర్ల షణ్ముఖ రెడ్డి, గోపవరం గగ్గుటూరి గౌస్ మోహిద్దీన్

## రైతు భరోసా పడిన అకౌంట్లను హోల్డ్ లో పెట్టొద్దు

### కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 20(పల్లె వెలుగుదినపత్రిక) ఈరోజు కల్వకుర్తి మండల కేంద్రం లోని %ాదీ×% బ్యాంక్ మేనేజర్ గారికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హోల్డ్ లో పెట్టిన రైతుల అకౌంట్లను హోల్డ్ లో నుంచి తొలగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ గారితో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు , కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యవసాయ సేద్యానికి ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దన్న ఉద్దేశం తో పంటల పెట్టుబడిగా రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12000 రూపాయలు సంవత్సరానికి గాను నిర?యించిన వారి అకౌంట్లలో తమరి బ్యాంకుల ద్వారా నిధులు వేస్తే మీరు పాత బకాయిల పేరిట వారికి ఇవ్వకుండా రైతుల అకౌంట్లను హోల్డ్ లో పెట్టడం సరికాదన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో పెట్టుబడి డబ్బులు లేక వ్యవసాయం మానేసే పరిస్థితి కొందరికి ఉంటే మరి కొందరు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకోని ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. ఇలా అయితే వ్యవసాయం రంగం అభివ ృద్ధి ఎలా చెందుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాబట్టి రైతులను అప్పుల పాలు చెయ్యొద్దనే ఉద్దేశం తో రైతులకు నేరుగా అకౌంట్ల ద్వారా నిధులు ఇస్తూ ఉంటే బ్యాంకు అధికారులు సహకరించక పోతే ఎలా అంటూ ఇప్పటైన పాత బకాయిల పేరిట అకౌంట్లను హోల్డ్ లో పెట్ట కుండ, పెట్టిన వాటిని హోల్డ్ నుంచి తీసి సకాలంలో రైతులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్య కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాల్ రాజు, మార్చాలా గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, జంగయ్య, పాండు,పవన్ తదితరులు ఉన్నారు.

## ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల పైనా చర్యలు తీసుకోవాలి -ఏబీవీపీ



కల్వకుర్తి: జూన్ 20 (పల్లె వెలుగుదినపత్రిక) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కల్వకుర్తి అశోక్ కుమార్ గారికి ఫిట్నెస్ లేని బస్సుల పైన మరియు ఓవర్ లోడెడ్ బస్సుల పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది నగర కార్యదర్శి అక్కి వంశీ మాట్లాడుతూ నగరంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్నారు మరియు బస్సులో ఓవర్ లోడెడ్ గా నడుపుతున్నారు దీనివల్ల విద్యార్థులు చాలా ఇబ్బందికి గురవుతున్నారు వెంటనే ఫిట్నెస్ లేని బస్సులను మరియు ఓవర్ లోడెడ్ బస్సులను సీజ్ చేయాలని చర్యలు తీసుకోవాలని ఆర్టీవో గారిని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ మరియు నాయకులు శివరాం సాయి చరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా కోళ్ల కృష్ణ యాదవ్

జూన్ 20 పల్లె వెలుగు దినపత్రిక డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల క ృష? యాదవ్ అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చీర్యాల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో విద్యుత్, డ్రైనేజ్, రోడ్డు, మంచినీటి సమస్యలు ఆయన ద ృష్టికి వచ్చాయి. ప్రతి సమస్యను పరిష్కారం చేసేందుకు క ృషి చేస్తానని తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ ద ృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మార్కెట్ డైరెక్టర్. బత్తుల వేణుగోపాల్ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రామిడి సుమన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు గౌరీ శంకర్ గౌడ్, బత్తుల వేణుగోపాల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ దమ్మాయిగూడ





**జూన్ .20. పల్లె వెలుగు దినపత్రిక** అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా దమ్మాయిగూడ మున్సిపాలిటీ నిలుస్తుందనడంలో సందేహం లేదు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు,నాయకులతో కుమ్మక్కై అందినకాడికి దండుకుంటూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు.దమ్మాయిగూడమున్సిపాలిటీ పరిధిలోనీ చీర్యాల గ్రామంలో యథేఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.చీర్యాల గ్రామంలో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా,మున్సిపల్ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.దీంతో అక్రమ నిర్మాణదారులు ఆడిందే ఆట,పాడిందే పాటగా మారింది.గతంలో చీర్యాల గ్రామ పంచాయతీని దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో విలీనం చేసిన,అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవటం లేదని,ప్రత్యేక అధికారులు కన్నెత్తి చూడటం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పట్టించుకోవలసిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు కాసులకు కకుర్తిపడి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనీ ఆరోపణలు ఉన్నాయి.దీనితో మున్సిపాలిటీకి రావలసిన ఆదాయానికి భారీగా గండి పడుతుంది.ఇప్పటికైనా దమ్మాయిగూడ మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్,సంబంధిత అధికారులు చీర్యాల గ్రామంలో ప్రత్యేక దృష్టి సారించి,నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.








## క్రమ శిక్షణ లేకుండా పార్టీ కి మంత్రి కి చెడ్డపేరు తీసుకోచ్చేలా చేసే వారిపై వేటు తప్పదు...

## మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి .



**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 20 (పల్లె వెలుగు న్యూస్)** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు మంగపేట మండలం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో కొందరు నాయకులపై అవినీతి ఆరోపణలు రావడం తో పూర్తిగా ఎంక్వైరి చేయించి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశానుసరం రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి పార్టీ కి చెడ్డపేరు తీసుకొస్తే ఎలాంటి వారు అయినా ఎంత పెద్ద నాయకుడు అయినా కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. అని హెచ్చరించిన పద్ధతి మార్చుకోలేదు .కనుక బిక్ష%శీ%పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి నాగయ్య అదే ఊరు లో ఇందిరమ్మ ఇండ్లు ఇపిస్తాం అని డబ్బులు వసూల్ చేశారు అని ఆధారాలు ఉండటం తో అధిష్టానం నిర?యం మేరకు నాగయ్య ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది అదే విధంగా ఎవరైనా అవినీతి కార్యక్రమాలు చేసిన ప్రజల దగ్గర డబ్బులు అన్యాయం గా తీసుకున్న వారిపై కూడా కఠిన నిర?యం తీసుకోవడం జరుగుతుంది అని తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి అన్నారు..

## రాజకీయ పబ్బం గడపడం కోసమే, -రాద్ధాంతం.

## ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రజలను మభ్య పెడుతున్న బి.ఆర్.ఎస్.బీజేపీ. పార్టీలు.

## ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయాక్.



**అదిలాబాద్ బ్యూరో జూన్ 20, పల్లె వెలుగు** ఖానాపూర్ నియజవర్గానికి మంజూరైన యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ను శాసనసభ్యులు ఉట్నూరు కు తరలించారని ఆరోపిస్తూ నిన్న నిరసన కార్యక్రమం చేపట్టిన %దీ=ూ , దీజీు% చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవనీ అన్నారు. ఈ సందఠరేగా బనావత్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ....... కేవలం రాజకీయ లబ్ధి పొందేందుకు స్థానిక సంస్థల ఎన్నికలను ద ృష్టిలో ఉంచుకుని కావాలని రాద్ధాంతం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనీ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా లాంటి అభివ ృద్ధి పథకాల్లో దూసుకెళుతున్న విషయాన్ని జీరి?ంచుకోలేక %దీ=ూ, దీజీు, %అబద్ధపు ధర్నాలు అవస్తవపు మాటలు మాట్లాడుడం సరైనదికాదన్నారు ఖానాపూర్ లో 79 ఎకరాల భూమికి 70 ఎకరాలు రికార్డుల్లో చూపిస్తుంది దీనికి సంబందించి అన్ని విషయాలు శాసనసభ్యులు ఖానాపూర్, తహసీల్దార్ చే 70 ఎకరాలు ఎవరెవరికి ఎంత కేటాయించబడినదో తెలియపరిచారు. ఖానాపూర్ నియోజకవర్గనికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల మొదటి విడతలోనే కట్టించాలనే ఏకైక ఉద్దేశ్యం తో పట్టణంలో స్థలం లేకపోవడంతోనే ఉట్నూరు లో సర్వే చేయించారని అన్నారు.

# సుంకిరెడ్డి మెగా ఉచిత కంటి వైద్య శిభిరం...



జూలై 05 శనివారం నుండి 13 ఆదివారం వరకు, ఫంక్షన్ హాల్,హైదరాబాద్ రోడ్,కల్వకుర్తి... కల్వకుర్తి మండలంలోని పలు గ్రామాలలో సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు... ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి సహకారంతో... ఐక్యత ఫౌండేషన్ మరియు శంకర నేత్రాలయ చెన్నై వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరం పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమాలు మార్చాలా, యంగంపల్లి జిల్లెళ్ళ,కుర్మిద్ద, పంజుగుల, ముకురాల, లింగాసానిపల్లి, గుండూరు, రఘుపతిపేట గ్రామాల్లో నిర్వహించిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మరియు స్థానిక నాయకులు మాట్లాడుతూ...సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు నియోజకవర్గ మరియు పరిసరప్రాంత నిరుపేదల ప్రజలను ద ృషితో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు గత సంవత్సరం కాలంగా వెల్దండ, ఆమనగల్ నిర్వహించిన రెండు క్యాంపులకు దాదాపు "10 వేల మందికి పైగా" హాజరవ్వగా, 8వేల మందికి కంటి పరీక్షల్లో,"6 వేల మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ" చేసారు,"290 మందికి పైగా కంటి శుక్లాల పేషెంట్లకు కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి" చేసి నిరుపేదల కంటి వెలుగులా నిలుస్తూ... మూడవ క్యాంప్ కల్వకుర్తి నిర్వహిస్తున్నారని, ఈ సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు ప్రతి ఒక్కరికి తెలియపరిచి,అందరు వినియోగించుకోనే ఉద్దేశంతోనే ప్రతి గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందఠరేగా తెలియజేశారు... ఈ కార్యక్రమాలలో... స్థానిక నాయకులు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు,మాజీ సర్పంచ్ వెంకయ్య,మార్చాలా మాజీ వార్డు మెంబర్ భారతి సుధాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డీ,ఎముక రవి,మాలిక్, మహేందర్,రమేష్, వినోద్ రెడ్డి,తిరుపతి రెడ్డి,రేణువాసు రెడ్డి,నాగరాజులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్ బాబా,గణేష్,శ్రీపతి,శేఖర్,శ్రీను,జాన్సీరాణి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ



**పల్లె వెలుగు న్యూస్ ( ఆమనగల్లు )** : కల్వకుర్తి మండలంలోని జిల్లెళ్ల గ్రామం నందు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గఠిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఎంపిటిసి శోభా శేఖర్ రెడ్డి, ఉప సర్పంచుల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గుమ్మకొండ రాజు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, నరేష్, తెలంగాణ జాగ ృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, గ్రామ పెద్దలు పాండు, రంగా రెడ్డి, యాదయ్య, ఇదమయ్య, అంజయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్న మంచిర్యాల విద్యాశాఖ అధికారులు.

## నారాయణ పాఠశాల ముందు వామపక్ష విద్యార్థి సంఘాల ధర్నా

**మంచిర్యాల బ్యూరో జూన్ 20, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా కాలేజీ రోడ్ లో ఉన్నటువంటి నారాయణ పాఠశాలలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా పాఠశాలల్లోనే అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్నారని సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు. ఈ సందఠరేగా మామపక్ష విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ.....

కనీసం %వీ=ూ% రేటు లేకుండా పుస్తకాలపై టై, బెల్ట్, షూ పేర్లతో 5000 నుండి 15000 వరకు విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ వసూలు చేస్తున్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏ ఒక్క పాఠశాలల్లో కూడా పుస్తకాలు అమ్మే విధానం లేదు కానీ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో మాత్రం విద్యార్థులను తల్లిదండ్రులను ఒత్తిడి తీసుకొస్తూ ఇక్కడే పుస్తకాలు టై, బెల్ట్, షూ కొనాలని వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా అడ్మిషన్లు పేరుతోటి లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటున్నారు. ఈ సమస్యపై వామపక్ష విద్యార్థి సంఘాలుగా నారాయణ పాఠశాల ముందు ధర్నా చేయగా మంచిర్యాల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ వచ్చి నామమాత్రంగా చుట్టం చూపుగా వచ్చి వెళ్లడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈరోజు విద్యాశాఖ అధికారులు కేవలం కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్నారు. కాబట్టి తక్షణమే దీనిపై కలెక్టర్ గారు స్పందించి సంబంధిత విద్యాశాఖ అధికారులు %ణజూ% ఈ జిల్లా నుండి తరలించాలని వారి పైన చర్యలు తీసుకోవాలని

విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి %వీ=ూ% ధర లేనటువంటి పుస్తకాలు అమ్ముతున్న నారాయణ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించి సెక్రటేరియట్ కార్యాలయంలో

విద్యాశాఖ అధికారులపై ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా మా ద ృష్టికి వచ్చిన ఏ ఒక్క పాఠశాలను కూడా ఇదే తరహా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో %ూణూఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్,%ూ×ూదీ% జిల్లా కార్యదర్శి సన్నీ గౌడ్,%ఖూఖీ×% జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, జిల్లా నాయకులు %ూణూఖ%పి.సికిందర్,%ూ×ూదీ% సుమన్, మనిచరణ్ విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కాస్మెటిక్ సర్జరీ వికటించి గాయని మృతి

సౌందర్యాన్ని ఇనుమడింపజేసుకునేందుకు చేసిన కాస్మెటిక్ సర్జరీ వికటించి, మొజాంబిక్‌కు చెందిన ప్రముఖ గాయని, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ అనా బార్బరా బుర్దిని (31) టర్కీలో మ ృతి చెందారు. ఇస్తాంబుల్‌లోని టూసా ఆసుపత్రిలో ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, రొమ్ముల పరిమాణం పెంచే సర్జరీ, లైపోసక్షన్, ముక్కు సర్జరీల కోసం బుర్దిని ఇస్తాంబుల్ వచ్చారు. ఉచితంగా ఈ సర్జరీలు చేసి, అందుకు ప్రతిఫలంగా తమ క్లినిక్‌ను ప్రచారం చేయించుకునేందుకు ఆసుపత్రి యాజమాన్యం ఆమెతో ఒప్పందం కుదుర్చుకుంది. అయితే, శస్త్రచికిత్స జరిగిన కొన్ని గంటల్లోనే బుర్దినికి గుండెపోటు రావడంతో ఆమె విషాదకరంగా మరణించారు. ప్రాథమిక సంప్రదింపులు జరిపిన కొద్ది రోజులకే, షెడ్యూల్ కంటే ముందే, సరైన జాగ్రత్తలు తీసుకోకుండా, భోజనం చేసిన తర్వాతే సర్జరీ చేశారని ఆమె భర్త, ప్రముఖ కళాకారుడు ఎల్గార్ సుయెయా ఆరోపించారు. తన భార్య మరణంతో ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ టూసా ఆసుపత్రి గతంలోనూ సర్జరీ సంబంధిత మరణాల విషయంలో విమర్శలు ఎదుర్కొందని, ఇటీవలే పేరు మార్చుకుందని సమాచారం. ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం స్పందిస్తూ, పూర్తి చట్టపరమైన, వైద్యపరమైన సమాచారం అందించాకే సర్జరీ చేశామని, కోలుకుంటున్న దశలో "ఊహించని సమస్య" తలెత్తిందని తెలిపింది. వెంట్రిక్యులర్ ఫిబ్రిలేషన్ కారణంగా గుండెపోటు వచ్చిందని, 90 నిమిషాలు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని వివరించింది.



మరణానికి కచ్చితమైన కారణం నిర్ధారించేందుకు చట్టపరమైన దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తున్నామని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోంది.

# ఎర్రజెండాలతో ఎరుపెక్కిన వెలిశాల..





**- భారీగా తరలివచ్చిన అభిమానులు, నేతలు**

**- అశ్రునయనాల మధ్య గణేష్ కు కడసారి వీడ్కోలు..**

**- హాజరైన పౌరహక్కుల నేతలు, బంధుమిత్రుల కమిటీ సభ్యులు..**

**భూపాలపల్లి జూన్ 20 పల్లె వెలుగు ప్రతినిధి:** ఎర్రజెండాలతో వెలిశాల గ్రామం ఎరుపెక్కింది.అభిమానులు, వివిధ పార్టీల నేతలు భారీగా తరలివచ్చారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు వివిధ పార్టీల నాయకుల అశ్రునయనాల మధ్య గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ బిరుసు కడసారి వీడ్కోలు పలికారు. పౌరహక్కుల నేతలు, బంధుమిత్రుల కమిటీ సభ్యులు హాజరై గాజర్ల రవికి ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఆంధ్రప్రదేశ్లోని రంపచోడవరం నుండి వెలిశాలకు గాజర్ల రవి మృతదేహాన్ని తరలిస్తున్న క్రమంలో చిట్యాల మండలం లోని చల్లగరిగలో అభిమానుల కోరిక మేర కు కొద్దిసేపు ఆపగా గ్రామస్తులు, అభిమానులు భారీగా తరలివచ్చి నివాళులర్పించారు. అదేవిధంగా చిట్యాల, టేకుమట్ల మండల కేంద్రాల్లోనూ మధ్యలోనే ఆపి స్థానికులు నివాళులర్పించారు. అనంతరం పంగిడిపల్లి గ్రామం శివారు నుండి వెలిశాలలోని స్వగృహం వరకు ఎర్ర జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు నినాదాలు చేశారు. రవి ఎన్కౌంటర్ బూటకమని దీనిపై విచారణ జరిపించాలని వివిధ సంఘాల నేతలు ఆరోపించారు. గణేశ్ అమర్ హై అంటూ పలు నినాదాలు చేశారు. అనంతరం గ్రామస్తుల సందర్శనార్థం వెలిశాలలోని గాజర్ల కుటుంబ సభ్యులకు చెందిన ఓపెన్ స్థలంలో మృతదేహాన్ని ఉంచారు. ఈ క్రమంలో వివిధ పార్టీ నేతలతో పాటు బంధుమిత్రుల కమిటీ సభ్యులు పౌర హక్కుల సంఘం నేతలు హాజరై ఎర్రగుడ్డను కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పలు విప్లవ గీతాలు ఆలపించారు. గాజర్ల రవి కడసారి చూపు కోసం వివిధ గ్రామాల నుండి ప్రజలు అభిమానులు భారీగా తరలి రావడంతో వెలిశాలలో వాహనాల రద్దీ పెరిగి భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. చివరికి అంత్యక్రియలు ప్రారంభం చేసి డప్పు చప్పుళ్ళు, ఎర్రజెండాలు, విప్లవ గీతాల మధ్య ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులో అశ్రునయనాల మధ్య కడసారి వీడ్కోలు పలికారు. మృతుని సన్నిహితులు బంధువులు భారీగా చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామ శివారు లో దహన సంస్కారాలు ఘనంగా నిర్వహించారు.

**– ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నివాళి..** మావోయిస్టు పార్టీ నాయకుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ పార్థీవ దేహానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ నాయకుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ తరువాత మృతదేహం స్వంత గ్రామానికి రాగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వెలిశాల గ్రామానికి వచ్చి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, గణేష్ సోదరుడు అయినటువంటి మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అలియాస్ ఐతు తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని ఆయనను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**– ఎమ్మెల్సీ మధుసూదనాచారి నివాళి..** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో గాజర్ల రవి అలియాస్ గణేష్ అంత్యక్రియలకు తెలంగాణ తొలి శాసనసభాపతి, ఎమ్మెల్సీ, మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి హాజరై ఘనంగా నివాళులర్పించారు. మృతదేహం సొంత గ్రామానికి రాగా విషయం తెలుసుకున్న శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి వెలిశాల గ్రామానికి వచ్చి గాజర్ల రవన్న పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు, వారి సోదరుడు మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ను కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఈ సందర్భంగా మధుసూదనాచారి మీడియాతో మాట్లాడుతూ కగార్ పేరిట జరుగుతున్న దారుణ మారణకాండ ఆపాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకున్నది వారి జీవితాల్లో అభివృద్ధి, సంక్షేమం కొరకే కానీ చంపబడడం కొరకు కాదన్నారు. ఈ మారణకాండను వెంటనే ఆపి, సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించి నిజానిజాలు నిగ్గు తేల్చాల్సిందిగా డిమాండ్ చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ శ్రేణులు , తెలంగాణ ఉద్యమకారులు, సిరికొండ అభిమానులు పాల్గొన్నారు.

**– తీన్మార్ మల్లన్న పరామర్శ..** వెలిశాల గ్రామంలో గణేష్ గాజర్ల రవన్న గారి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గాజర్ల అశోక్ అన్న ను కలిసి పరామర్శించారు. మీడియాతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ ఆపేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఈ మారణ హోమంను నిలిపివేయాలన్నారు. ఇంకెన్నాళ్లు కొనసాగిస్తారని తీన్మార్ మల్లన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించాడు. మావోయిస్టులు చర్చలు చేస్తామని చెప్పినా వారిని పిట్టల్లా దొరకబట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని, ఇలాగే చంపుకుంటూ పోతే సమస్యలు పరిష్కారం కావని ఏదైనా వారిని పిలిపించి వారి డిమాండ్లు విని సమస్య పరిష్కారం చేసుకోవాలని తీన్మార్ మల్లన్న హెచ్చరించారు. తీన్మార్ మల్లన్నతో బీసీ జేఏసీ హరి శంకర్ గౌడ్, ఓదెలు, తెలంగాణ రాష్ట్ర తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షుడు మాదం రజిని కుమార్, తీన్మార్ మల్లన్న టీం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

**– అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు..** విప్లవ వీరుడు మావోయిస్టు పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్ అంతిమయాత్రలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, పాల్గొని ఉద్యమ వీరుడికి ఘనంగా నివాళి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, దొర గడీల దగ్గర వెట్టి చాకిరి విముక్తి కోసం, భూస్వాముల నియంత్రత్వం పోవాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేసి, భూస్వాములకు వ్యతిరేకంగా, రాజ్యానికి వ్యతిరేకంగా బలహీన వర్గాలకు, సమాన హక్కులు ఉండాలని, సమ సమాజ స్థాపనకై ఎంతో కృషి చేసిన పోరాట వీరుడు కామ్రేడ్ గాజర్ల రవి, అలియాస్ ఉదయ్, అలియాస్ గణేష్ మన ప్రాంతానికి కాకుండా ఇతర రాష్ట్ర ప్రాంతాల బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని అన్నారు, కామ్రేడ్ గాజర్ల రవి మరణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హత్యగా భావిస్తున్నామని అన్నారు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ పార్టీతో శాంతి చర్చలు జరిపి ఈ బూటకపు ఎన్కౌంటర్లు జరగకుండా చూడాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం ఉద్యమ పార్టీపై వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆది రఘు, మాజీ సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్ధమారి మహేష్ యాదవ్, దుబ్యాల మాజీ సర్పంచ్ బిలకంటి ఉమేందర్రావు, మమ్మద్ అబ్జల్, వెలిశాల గ్రామ అధ్యక్షుడు సంపత్, చెరుకు రాజిరెడ్డి నల్లబెల్లి సారయ్య, గువ్వాడి లక్ష్మణ్, గువ్వాడ శివ, దేవేందర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

**– బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..** టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్కౌంటర్ లో మరణించగా, మృతదేహం శుక్రవారం ఉదయం స్వంత గ్రామం వెలిశాలకు తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ వెలిశాల గ్రామానికి వచ్చి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజర్ల రవి అలియాస్ గణేష్ సోదరుడు అయినటువంటి మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అలియాస్ ఐతు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ వెంట బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీపతి గోపి, పెరుమాండ్ల అనిల్, శనిగరపు సుమన్, కొడారి అనిల్ తదితరులు ఉన్నారు.

**– గణేష్ కు నివాళులర్పించిన గౌడ సంఘం నేతలు..** గాజర్ల రవి అలియాస్ గణేష్ కు శుక్రవారం తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. టేకుమట్ల మండలం వెలిశాలకు చెందిన గాజర్ల రవి అలియాస్ గణేష్ ఎన్కౌంటర్లో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఏపిలోని రంపచోడవరం నుండి శుక్రవారం తెల్లవారుజామున వెలిశాలకు కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తీసుకువచ్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు తడక సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్ గౌడ్, చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, జిల్లా నాయకులు ముత్యాల రాజబాబు గౌడ్, తదితరులు గాజర్ల రవి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గాజర్ల రవిది ముమ్మాటికి హత్యేనని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. గాజర్ల రవి మృతి చెందడం పేద ప్రజలకు తీరని లోటు అని ఈ సందర్భంగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్, ఏరుకొండ ప్రకాశ్, విజయ్ వివిధ మండలాలకు చెందిన గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు.






## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు




**-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**-ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ**

**మంచిర్యాల, జూన్ 19:** తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం చేస్తే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం మంచిర్యాలలోని నస్పూర్ సీసీసీ ప్రెస్ క్లబ్ లో టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జర్నలిస్టులకు అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని, ఈ నేపథ్యంలో అవగాహన లోపంతో ఫెడరేషన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను మామిడి సోమయ్య ఈ సందర్భంగా అభినందించారు.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ... రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ... జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ మహాసభలో సీపీఐ రాష్ట్రదర్శి వర్గ సభ్యుడు శంకర్, ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు యూసుఫ్, జిల్లా సన్నాహక కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మధు, కో- కన్వీనర్లు వెంకట స్వామి



**మంచిర్యాల జిల్లా నూతన కమిటీ ఎన్నిక** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కెంది. అధ్యక్షుడుగా మిట్టపల్లి మధు(సూర్య), ఉపాధ్యక్షుడుగా వెంకటస్వామి (ప్రజాపాలన), కార్యదర్శిగా గడ్డం సత్యంగౌడ్(నేటిధాత్రి), సంయుక్త కార్యదర్శులుగా నేరెళ్ళ నరేష్ గౌడ్, నరేందర్, సుమన్,రవి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎంఏ హఫీజ్, ఇప్ప సురేష్, సందలేని నర్సయ్య, సదానందం, శ్రీనివాస్,కోశాధికారి గా సబ్బని భాస్కర్,కార్యవర్గ సభ్యులుగా ఎండీ సుల్తాన్, ఎస్. మల్లేష్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శానగొండ శ్రీనాథ్ ఎన్నిక్కెనట్లు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.




## శరణార్థులను ఆదుకోవాలి..

**న్యాయవాది, సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు మోతే రాయలింగు.**

**మంచిర్యాల బ్యూరోబీ జూన్ 20, పల్లె వెలుగు** శరణార్థులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది, రాజలింగు మోతే అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవం సందర్భంగా మంచిర్యాల ఎస్ ఆర్ ఏ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... యుద్ధాలు, హింస, లేదా ఇతర కారణాల వల్ల తమ దేశాలను వదిలి వలస వచ్చిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి, వైద్య సహాయం, విద్యను అందించి వారికి ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని ఆయన అన్నారు. శరణార్థుల చట్టపరమైన న్యాయపరమైన హక్కులను కాపాడే బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.వారు సమాజంలో కలిసిపోయేల సమాన అవకాశాలు పొందేలా చూడాలన్నారు. వారిని సామాజిక దృక్పథంతో అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఏ రాష్ట్ర నాయకులు సైకాలజిస్ట్ డాక్టర్ అంబాల సమ్మయ్య, జిల్లా నాయకుడు కాంపెల్లి హరి చరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది.





## మహిళా సంఘాలలో సభ్యులు ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి రుణాల మంజూరు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించిన డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు

**కేసముద్రం, జూన్ 20(పల్లె వెలుగు** : శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో మండల సమైక్య సమావేశ మందిరంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం-25 పురస్కరించుకొని జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల సమైక్య మహిళా సభ్యురాళ్లతో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, హార్టికల్చర్ అధికారి జినుగు మరియన్న హాజరయ్యారు. జిల్లా సహకార అధికారి ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక చేయూతను అందించడం, జ్యూట్ బ్యాగుల తయారీ, గోల్డ్ ప్రెస్ ఆయిల్ తయారీ, బేకరీల నిర్వహణ తదితర ఉత్పత్తుల మార్కెటింగ్ చేయు విధానంపై అవగాహన కల్పించారు. ప్రస్తుత మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా అనుకూలమైన ఉత్పత్తులను తయారుచేసి గొప్ప వ్యాపారవేత్తలుగా ఎదిగి దేశ అభివ ృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలన్నారు. డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా అనేక పథకాలను ప్రవేశపెడుతుందని అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ పంపులు, ఆర్టీసీ బస్సులు నిర్వహణను మహిళా సంఘాల ద్వారా నిర్వహించడం, సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మహిళాఘాలలో సభ్యులుగా ఉన్న లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం మహిళా సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందని, సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. మండల పరిషత్ అభివ ృద్ధి కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని కల్వల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కుంట కౌసల్య ఇంటి నిర్మాణం కోసం మార్కింగ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా హార్టికల్చర్ అధికారి జి.మరియన్న ఆయిల్ ఫామ్, హార్టికల్చర్ పంటలపై మహిళా స్వయం సహాయక బ ృందాల సభ్యులకు అవగాహన కల్పించి, పంటలు పండించి ఆర్థిక అభివ ృద్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, డిపిఎం నళిని, ఏపిఎం రాజీర్, మండల సమైక్య సిబ్బంది అమ ృత, సోఫియా, ఉమ, వెంకటనారాయణ, శ్రీనివాస్, వెంకటరమణ, పరుశురాం, స్థానిక పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.





# రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి.

### జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.



**ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు ) జూన్ 20:** మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ (జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం) ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభించడం జరిగినది. జిల్లా లోని 222 రేషన్ షాపుల ద్వారా తేది.19.6.2025 నాటికి కేవలం 19 రోజుల్లో 5,218 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం ను లబ్ధిదారులకు పంపిణీ చేసి రాష్ట్రంలో ములుగు జిల్లా ముందంజలో ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రేషన్ కార్డు దారులకు ఇబ్బందుల కలుగకుండా రేషన్ సన్న బియ్యం లబ్ధిదారులకు 100 శాతం పంపిణీ చేయడం జరిగినదని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్ నిషా లేని భారతదేశం కావాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 20 :** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ రెవెన్యూ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది ఈ సమావేశంలో వచ్చిన కలెక్టర్ గారు మాట్లాడుతూ నషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్య లక్ష్యాలు వివరించారు అందులో భాగంగా మన జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ముఖ్య లక్ష్యం నషా ముక్త్ భారత్ అభియాన్ నిషా లేని భారతదేశం కావాలి వాటి దుష్ప్రవాలను ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని తెలియజేశారు మన జిల్లా మన జిల్లాలో మాదకద్రవ్యా రహిత జిల్లాగా ముందుండాలని కోరారు ముఖ్యంగా నషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వారం రోజులు షెడ్యూల్ రూపొందించారు 21.06.2025 నుండి 26.06.2025 వరకు వరుసగా నషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమాలను ప్రజలందరికీ అవేర్నెస్ కలిగే విధంగా రూపొందించాలని తెలియజేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ముఖ్యంగా కార్యక్రమంలో భాగంగా పోస్టర్స్ పాంప్లెంట్స్ అందరికీ కూడా వీటిపై అవేర్నెస్ కలిగే విధంగా చేయాలని తెలియజేశారు. ముఖ్యంగా పిల్లలు కాలేజెస్ డిగ్రీ కాలేజెస్ యూనివర్సిటీ పోస్టర్స్ లో ప్రతి ఇన్స్టిట్యూషన్ వద్ద క్లబ్స్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ప్రతినెల వీరు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి వాళ్లకి మాదక ద్రవ్యాల గురించి వాటి దుష్ప్రభాతం గురించి తెలిసేటట్లుగా వాటి గురించి చర్చించాలని తెలియజేశారు. మాదకద్రవ్యాలకి లోను కాకుండా చూడాలని తెలియజేశారు. నిషా అంటే మత్తు మైకం కమ్మే పదార్థాల వినియోగం అందులో వాటి వినియోగం వల్ల కలిగే దుష్ప్రవరాలను వివరించారు గంజా పొగాకు మద్యం మొదలైన వాటి ఉపయోగం వల్ల యువత ఇలా బలైపోతుందో వివరించారు ప్రోగ్రాం మన జిల్లాలో మాదకద్రవ్య వ్యవస్థ ఎక్కడ కూడా ఉండకుండా చేయాలి మరి యువతను దాని నుండి విముక్తి కల్పించాలి 26 ఆరు 24 డిజిటల్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా మీడియా వాలా ప్రచారం పెద్దది చాలా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని కోరారు టీవీ లోకల్ ఛానల్ మీడియా ఏర్పాటు చేసి ప్రజలందరికీ యువతకు దీనిపై అవేర్నెస్ కల్పించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చూపించారు. ఇందులో భాగం గా ఈ క్రింద తెలియజేసిన విధంగా జిల్లా లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమ వివరాలు. యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్ -2025 జిల్లా స్థాయిలో ఎన్ ఎం బి ఏ కింద వారం రోజుల కార్యాచరణ వివరాలు 1. 20 జూన్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా స్థాయి నాషా ముక్త్ ప్రచార కమిటీ సమావేశం 2. 21 జూన్ జూన్ స్పోర్ట్స్ టోర్నమెంట్లు/ ఇంటర్నేషనల్ యోగా డే డ్రగ్ – జిల్లా స్థాయిలో ఉచిత స్పోర్ట్స్ టోర్నమెంట్లు లేదా మొత్తం 33 జిల్లాల్లో యోగా సెషన్ నిర్వహించనున్నారు 3. 22 జూన్ జూన్ ప్రచారాలు లేదా అవగాహన సెషన్లు/ సెమినార్లు/ సెమినార్లు/ వెబ్నార్లు అధికారిక జోన్లు, కార్యాలయాలు %e% హాట్స్పాట్ ప్రాంతాలు లేదా పాఠశాల మరియు కళాశాలలలో అవగాహన సెషన్లు/ సెమినార్లు/ సెమినార్లు/ వెబ్నార్లు 4. 23 జూన్ జూన్ మొత్తం 33 జిల్లాల్లోని భారీ తోటల పెంపకం విద్యార్థులు మరియు అధికారులు, థీమ్: "మీ మనస్సును నయం చేయండి మరియు ఒక చెట్టును నాటండి- మందులకు నో చెప్పండి" 5. 24 జూన్ డిజిటల్ ఎంగేజ్మెంట్ సోషల్ మీడియా ప్రచారం హ్యాష్ట్యాగ్తో టెలివిజన్లో, స్థానిక ఛానెల్స్ ఇట్స్. 6. 25 జూన్ పోస్టర్ లేదా ఆర్ట్ మేకింగ్ కాంపిటీషన్/ స్ట్రీట్ ప్లేస్ (నుక్కడ్ నాటక్) లేదా ఫ్లాష్ మాబ్స్ 1. థీమ్: "మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క గొలుసులను విచ్ఛిన్నం చేయండి లేదా ఒక చెడ్డ ఎంపిక జీవితాన్ని మార్చగలదు". 2. పాఠశాలలు మరియు కళాశాలలో మాదకద్రవ్య అవగాహనపై నినాద రచన పూర్తి. 3. విద్యా సంస్థలలో వీధి ప్లేలు లేదా ఫ్లాష్ మాబ్స్ ప్లే చేస్తుంది. 7. 26 జూన్ 26 మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని పాటించడం 1. జిల్లా స్థాయిలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని పాటించడం. 2. విద్యార్థులు, యువత మరియు సంఘాలు మొదలైన వాటితో అవగాహన ర్యాలీలు %e% అవగాహన వాహనాలు 3. నినాదాలు మరియు బ్యానర్లతో అవగాహన 4. సంతకం ప్రచారాలు 5. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు మరియు హాట్స్పాట్ ప్రాంతాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఎన్ ఎం బి ఏ భారీ ప్రతిజ్ఞ. 6. ప్రముఖుల అవగాహన ప్రసంగాలు 7. మిషన్ పరివర్తన స్టాల్స్ 8. ఎన్ ఎం బి ఏ ఫోటో ఎగ్జిబిషన్ 9. సాంస్కృతిక కార్యక్రమాలు మొదలైనవి 10. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ఇతర అధికారులతో పాటు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించడానికి జిల్లా మేజిస్ట్రేట్ (డిఎం) నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలందరికీ అవేర్నెస్ కల్పించడం కోసము కళాకారులు,వాలంటీర్స్ పోలీస్ డిపార్ట్మెంట్స్ మరియు పిల్లల చేత డాన్స్ ప్రోగ్రామ్స్ రూపొందించాలని దాని ద్వారా వారికి త్వరగా అవేర్నెస్ కలుగుతుందని తెలియజేశారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం నష ముక్త్ భారత్ అభియాన్ యొక్క లక్ష్యం నిషా లేని భారతదేశము కావాలి. వాటి దుష్ప్రభావాలు తెలియజేయాలి వాటి ప్రభావం యువతపై పడకుండా యువతను దాని నుండి రక్షించాలి. దీని కోసం జిల్లాలో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాములు మన జిల్లాలో మాదకద్రవ్యాల వ్యవస్థ ఎక్కడ కూడా ఉండకుండా చేయాలి. దాని నుండి యువతను విముక్తి కల్పించాలి. ఎక్కడైనా యువత దీనికి అడిక్ట్ అయినట్లయితే వారిని వెతికి వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలి. వాటి బారి నుండి రక్షించాలి. అలాంటి హైరిస్క్ ఏరియాస్ గుర్తించాలి. అక్కడ అవేర్నెస్ ప్రోగ్రాములు రూపొందించాలి ముఖ్యంగా అవగాహన కార్యక్రమాలకు మన జిల్లాలో ఉన్నత విద్యాసంస్థలు, కళాశాలలు, ఉన్నత పాఠశాలలో, డిగ్రీ కళాశాలలో అందులో విద్యార్థులు, ఉపాధ్యాయులకి కూడా అందరూ పాల్గొనే విధంగా చూడాలి. మరి వారికి అవేర్నెస్ కల్పించాలి. ప్రతి ఇన్స్టిట్యూషన్లో టీచర్స్ మరియు పిల్లల చేత క్లబ్స్ ఏర్పాటు చేయాలి ప్రతినెల డ్రగ్స్ నుండి డిస్కర్షన్ జరిగే విధంగా చూడాలి. మరి వారికి కూడా అవేర్నెస్ కల్పించాలి ఈ కార్యక్రమంలో భాగంగా మన జిల్లాలో 21.06.2025 నుండి 26.06.2025 వరకు వీక్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని పకడ్బందీగా నిర్వహించాలని ప్రజలలోకి చొచ్చుకొని వెళ్లే విధంగా నిర్వహించాలని తెలియజేశారు. 21.06.2025 రోజున యోగ డే నిర్వహించాలని ముఖ్యంగా చివరి రోజున జిల్లా హెడ్ క్వార్టర్ లో పెద్ద ఎత్తున నష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని మరియు ర్యాలీని నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నషాముక్తి భారత్ అభియాన్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు . నష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో మండల హెడ్ క్వార్టర్స్ లు ఉన్నటువంటి ఆఫీసర్స్ ఎంపీడీవో, ఎంపీవో, తాసిల్దార్ ఇతర అధికారులు అందరిని కూడా ఇన్వాల్వ్ చేసి ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించినటువంటి మెటీరియల్స్ అన్నీ కూడా వెళ్లేలా చూడాలి. మరియు ముఖ్యంగా తినే ఐటమ్స్, ఫుడ్ ఐటమ్స్ కూడా డ్రగ్స్ పదార్థాలతో కలిసినటువంటి ఫుడ్ ఐటమ్స్ ని కూడా తెలియజేయాలి. అందరూ జిల్లాలో ఉన్న అధికారులు అందరూ కూడా ఈ ప్రోగ్రామ్స్ ప్రజలలోకి వెళ్లే విధంగా కలిసికట్టుగా పనిచేయాలని తెలియజేశారు.

# కొండ అనుచిత వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భేటీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 20:** వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో కొండా వర్సెస్ ఎమ్మెల్యేల రాజకీయ యుద్ధం మొదలైంది. కొండా మురళీ వ్యాఖ్యలపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి ఆగ్రహ జ్వాలలతో రగిలిపోతున్నారు. ఈమేరకు శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇంట్లో రహస్యంగా వీరంతా భేటీ అయ్యారు. కొండా మురళీధర్‌రావు, సురేఖలు తరుచూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఎమ్మెల్యేల గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని, ఈ విషయంపై సీరియస్‌గా స్పందించకపోతే ప్రజల్లోకి, కాంగ్రెస్ క్యాడర్‌లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని చర్చించుకున్నట్లు తెలిసింది. కొండా దంపతులపై పార్టీ కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్టానాన్ని డిమాండ్ చేయాలని తీర్మానించుకున్నారు. ఈ విషయంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు, సీఎం, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌కు లిఖిత పూర్వక వినతిపత్రం అందజేయడంతో పాటు ఏఐసీసీ నేతల దృష్టికి తీసుకెళ్లాలని నిర?యించుకున్నారు. అధిష్టానికి అల్టిమేటం..! కొండా దంపతులపై పార్టీపరమైన వేటువేయాలని ఎమ్మెల్యేలు పట్టుబడుతున్నట్లుగా సమాచారం. శుక్రవారం మధ్యాహ్నం ఎమ్మెల్యేల భేటీ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీలో పాల్గొన్న ఎమ్మెల్యేలకు స్వయంగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. మీడియా ఎదుట తొందరపాటుగా ఏం మాట్లాడవద్దని సూచించినట్లు తెలుస్తోంది. పార్టీ అన్ని గమనిస్తూనే ఉంది. అధిష్టానం చర్యలకు అందరూ తలొగ్గాల్సి ఉంటుందని చెప్పినట్లుగా విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలా ఉండగా కొండా దంపతులు పార్టీలో ఉంటే తాము ఉండలేం అంటూ తేల్చిచెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే ఇదే అంశంపై హైదరాబాద్‌లో స్పందించిన పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్.. ఎవరైనా పార్టీ లైన్‌లోనే పనిచేయాలని, పార్టీకి విరుద్ధంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవంటూ కూడా కొండా మురళీ వ్యాఖ్యలను ఉద్దేశించి ఆయన ప్రకటన చేయడం ఇప్పుడు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కొండా మురళీ వ్యాఖ్యలు, ఎమ్మెల్యేల ప్రతి స్పందనసేపథ్యంలో పీసీసీ ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. అధిష్టానం వద్ద ఎవరి బలమెంత..? ఇప్పుడు పార్టీలో..అధిష్టానం వద్ద ఎవరి బలమెంత..! ఎవరు ఎక్కువ.. ఎవరికి ఎక్కువ...ఎవరు తక్కువ..ఎందుకు తక్కువ..? అన్న లెక్కలు తేల్చుకునేందుకు ఎమ్మెల్యేలు సిద్ధమవుతుండటం గమనార్హం. పార్టీకి కొండా దంపతులు కావాలో.. అంకితభావంతో పార్టీ కోసం కష్టపడుతున్న తాము కావాలో.. తేల్చుకోవాలంటూ నలుగురు ఎమ్మెల్యేలు అధిష్టానానికి సూటిగా స్పష్టంగా తమ వైఖరినివెల్లడించినట్లుగా తెలుస్తోంది. కొండా దంపతులతో ఎమ్మెల్యేలు పెరిగిన గ్యాప్‌ను తగ్గించేందుకు అధిష్టానం ఎంత వరకు కృషి చేస్తుంది..?



ఎవరి వైపు నిలుస్తుంది..? ఎమ్మెల్యేలను బుజ్జగిస్తూ..కొండా దంపతులకు అండగా నిలుస్తుందా..? ఎమ్మెల్యేల అలకను.. ఆవేశానికి మద్దతు పలుకుతూ.. కొండా దంపతులపై చర్యలకు దిగుతుందా అన్నది ప్రస్తుతానికి పొలిటికల్ సస్పెన్స్ అనే చెప్పాలి. ఇదిలా ఉండగా మహేష్‌కుమార్ గౌడ్ హెచ్చరిక తర్వాత కూడా ఓ మీడియా సంస్థతో సురేఖ మాట్లాడుతూ.. కడియం నల్లికట్లోడు.. నా మంత్రి పదవి పోతుందని ప్రచారం చేస్తున్నాడు.. నాకు అద ృష్టం ఉంది కాబట్టే నాకు మంత్రి పదవి వచ్చింది...ఆయనకు అద ృష్టం ఉన్నప్పుడు ఆయనకు వచ్చింది.. నాకు మంత్రి పదవి వచ్చిన్నందుకు కడియం తట్టుకోలేకపోతున్నడు..అంటూ ఆరోపణలతో కూడిన విమర్శలను కంటిన్యూ చేయడం చూస్తుంటే మాత్రం కాంగ్రెస్‌లో రేకెత్తిన వర్గపోరు మాత్రం ఇప్పట్లో సమసిపోయేలా లేదని స్పష్టమవుతోంది.

# ఆయిల్ ఫామ్ సాగు మరియు ఉద్యాన పంటలపై అవగాహన కార్యక్రమం



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్ 20:** శుక్రవారం. రోజున రాంనగర్, గోవిందరావుపేట మండలంలో ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత గురించి జిల్లా ఉద్యాన అధికారి శ్రీ దండు సంజీవరావు గారు మాట్లాడుతూ భారతదేశంలో వంటనూనెల ఉత్పత్తి 16.69 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా 33.20 మిలియన్ మెట్రిక్ టన్నుల వినియోగం జరుగుతున్నది. సంవత్సరానికి భారతదేశంలో పామ్ ఆయిల్ 259 లక్షల టన్నులు వినియోగానికి అవసరం కాగా 100 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుంది.కావున 67% పామాయిల్ ఇతర దేశంలో నుండి దిగుమతి సుంకం చెల్లించి తీసుకుంటున్నాము. మనదేశంలో 13.24 లక్షల ఎకరాల్లో సాగు ఉండగా ఇంకా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు కావాలని వంటనూనెల దిగుమతి భారాన్ని తగ్గించడానికి భారత్ ఆయిల్ ఫామ్ మిషన్ పథకాన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుంది. జె. శ్రీకాంత్ ఉద్యాన అధికారి ములుగు డివిజన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలపై 90% రాయితీ అనగా ఎకరానికి రూ.11600/- మరియు 4 సంవత్సరాల వరకు అంతర పంటలు యాజమాన్యం కోసం రూ.16800/- డ్రిప్ పరికరాల కోసం రూ. 22,518 మొత్తంగా రూ.50918/- రాయితీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అందిస్తుంది. ఆయిల్ ఫామ్ పంట కాకుండా సమగ్ర ఉద్యాన పంటల అభివ ృద్ధి పథకంలో మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, మల్చింగ్, పథకాలు అమల్లో ఉండగా మైక్రో ఇరిగేషన్ పథకంలో డ్రిప్, స్ప్రింక్లర్ కూడా రైతులకు అందించడం జరుగుతుంది. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా సౌర విద్యుత్తు మోటార్లు, డ్రిప్ తో పాటు ఆయిల్ ఫామ్ మొక్కలు 100% రాయితీపై పట్టా కలిగిన పోడు భూములను కలిగిన గిరిజన రైతులకు ఐటిడిఏ, ఏటూరునాగారం ద్వారా మంజూరు కావడం జరుగుతుంది. కావున ఆసక్తిగల రైతులు దరఖాస్తులను సమీప పెసా కోఆర్డినేటర్స్, మండలంలోని ఆయిల్ ఫామ్ ప్రతినిధి లేదా సమీప ఉద్యాన అధికారులను సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీకాంత్, కే ఎన్ బయో సైన్స్ మండల ప్రతినిధి సురేష్, నవీన్ నాయక్, రైతులు సోనియా నాయక్, భుక్య మోహన్, సీతారాం, సమ్మయ్య, సారక్క, రజిత, శారద, తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com